ప్రజాశక్తి

మంగళవారం 6 డిసెంబర్ 2022 8 పేజీలు

గుంటూరు పల్నాడు





మెరుగుపడని తాగునీటి సరఫరా

- శీతాకాలంలోనే అంతంత మాత్రం
- కమిషనర్‌కు తప్పుడు నివేదికలు ఇస్తున్న అధికారులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి



గుంటూరులో తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా మారింది. లీకుల సమస్యతో తాగునీటి సమస్య తలెత్తుతున్నా ఎవ్వరూ పట్టించుకోవడంలేదు. ప్రధానంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో రోజుకు అరగంట కూడా తాగునీటి సరఫరా జరగడం లేదు. 24 గంటల నీటి సరఫరా లక్ష్యంతో 2013లో రూ.460 కోట్ల వ్యయంతో రక్షిత మంచినీటి పథకం నిర్మాణం చేపట్టినా ఇప్పటి వరకు తాగునీటి సరఫరా మెరుగు పడటంలేదు.


2018లోనే ఈ పథకం పూర్తయిందని అన్నిప్రాంతాల్లో తాగునీటి సరఫరా మెరుగ్గాఉందని చెబుతూ వచ్చారు. ఇప్పటికి నిత్యం ఎదో ప్రాంతంలో తాగునీటి సమస్య వెంటాడుతూనే ఉంది. ఇంజినీరింగ్ విభాగంలో అధికారుల మధ్య ఆదిపత్య పోరు వల్ల వాస్తవ పరిస్థితులు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడం లేదు. ఇప్పటికీ లీకుల సమస్యతో లక్ష్మీపురం నుంచి గుజ్జనగుండ్ల వరకు, అశోక్ నగర్, స్తంభాలగరువు, విద్యానగర్, కొరిటపాడు, నవభారత్ నగర్, గుంటూరు వారితోట తదితర ప్రాంతాల్లో తరచూ నీటి సమస్యలు తలెత్తుతున్నాయి. లక్ష్మీపురం రిజర్వాయర్‌తో పాటు నెహ్రూనగర్, నాజ్ సెంటర్ల రిజర్వాయర్ల పరిధిలో పైపు లైన్లకు తరచూ లీకులు ఏర్పడి నగరంలో ఎప్పుడు నీటి సరఫరా జరుగుతుందో ఎప్పుడు జరగదో తెలియనిపరిస్థితి నెలకొంది. రూ.460 కోట్లు ఖర్చుపెట్టి నగరం మొత్తం పాత పైపులైన్ల స్థానంలో కొత్త పైపు లైన్లు ఏర్పాటు చేశామని గతంలోనే అధికారులు ప్రకటించారు. కానీ ఇప్పటికీ పాత పైపులైన్లను వినియోగిస్తూ లీకుల రూపంలో కోట్లు వృధా చేస్తున్నా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు.

ఉండవల్లి పంపింగ్ స్టేషన్ నుంచి నీటి సరఫరా లేదని కొంత కాలం, నగరంలో లీకులు ▶ 2లో

ప్రేమోన్మాది ఘాతుకం

డెంటల్ విద్యార్థిని దారుణ హత్య - ఐటి ఉద్యోగి కిరాతకం

వార్త మెయిన్‌లో



డిఇఒ ఆఫీసు వద్ద యుటిఎఫ్ మెరుపుధర్నా

సర్దుబాటు ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని డిమాండ్

ప్రజాశక్తి-గుంటూరు



ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు

వేసవి ముగిసేలోపు బదిలీలు, ప్రమోషన్లు పూర్తి చేస్తామని చెప్పి, పాఠశాలలు పున:ప్రారంభమై 5 నెలలు కావస్తున్నా బదిలీలు ప్రమోషన్లు చేపట్టకపోగా, ఇప్పుడు ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులు ఇవ్వటాన్ని వ్యతిరేకిస్తున్నామని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు. సర్దుబాటు ఉత్తర్వుల్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బదిలీలు నిర్వహించకపోవటం, ప్రమోషన్లు పొందిన వారికి ప్లేస్‌మెంట్స్ ఇవ్వకపోవటంపై రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఉపాధ్యాయులు యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక డిఇఒ ఆఫీసు ఎదుట సోమవారం మెరుపు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని చెబుతున్న ప్రభుత్వం విద్యారంగాన్ని గందరగోళానికి గురి చేస్తుందని విమర్శించారు. పాఠశాలల విలీన ప్రక్రియ, జిఒ 117 వల్ల ఉపాధ్యాయులకు, ▶ 2లో

ధాన్యం కొనుగోలు కంట్రోల్ రూంను సందర్శించిన జేసీ 2వ పేజీ

మంచుకొచ్చిన మృత్యువు

- రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం
- మరో ముగ్గురు పరిస్థితి విషమం
- శబరిమలై వెళ్లి దీక్ష విరమించి వస్తుండగా ఘటన
- మరో రెండు ఘటనల్లో ఇద్దరు మృతి



మృతులు బొలిశెట్టి పాండురంగారావు, పాశం రమేష్, బుడితి రమేష్, బుద్దన పవన్‌కుమార్ (ఫైల్)

ప్రజాశక్తి-తెనాలి

శబరిమలకు వెళ్లి దీక్ష విరమించిన వారు తిరిగి వస్తుండగా మంచు రూపంలో మృత్యువు కభళించింది. వాహనం ప్రమాదానికి గురికావ టంతో ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం పాలవగా, మరోకరు ఆస్పత్రిలో మృత్యువాత పడ్డారు. నాలుగు కుటుంబాల్లో విషాదాన్ని నింపిన ఘటనపై వివరాల ప్రకారం..

కృష్ణా జిల్లా పెడన నియోజకవర్గం నీలిపూడికి చెందిన 23 మంది ఆయ్యప్ప దీక్ష తీసుకున్నారు. ఈనెల ఒకటిన అంతా కలిసి ఒక వాహనంలో విజయవాడ రైల్వే స్టేషన్‌కు వచ్చారు. అక్కడి నుండి రైలులో శభరిమలై వెళ్లారు. దర్శనం ముగించుకుని, దీక్ష విరమించిన వారంతా నాలుగోతేదీన శబరిమలై నుంచి రైల్లో ఇంటికి తిరుగుముఖం పట్టారు. సోమవారం ఉదయం తెనాలి రైల్వే స్టేషన్‌లో దిగి ముందుగా మాట్లాడుకున్న ప్రకారం గతంలో వారొచ్చిన వాహనమే తెనాలి రైల్వే స్టేషన్‌లో సిద్ధంగా ఉంది. ఓగంటలో ఇంటికి చేరొచ్చనుకున్న వారంతా వాహనం ఎక్కారు. వాహనం బయలుదేరిన 10 నిముషాల్లోనే బాపట్ల జిల్లా ▶ 2లో

కమ్మేస్తున్న పొగమంచు.. 4వ పేజీ



నాయకులకు సమస్యలు చెబుతున్న వృద్ధ మహిళలు

భారాల మోత.. పథకాల కోత..

- సిపిఎం నాయకుల ఎదుట ప్రజల ఆవేదన
- విద్యుత్ రాయితీని పునరుద్ధరించాలి
- చెత్త పన్నును రద్దు చేయకుంటే ఆందోళన
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు

ప్రజాశక్తి - తాడేపల్లి

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన వివిధ రకాల పన్నులు తమకు భారంగా మారాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు ఎదుట పేదలు తమ గోడు వెళ్లబోసుకున్నారు. పన్నుల భారాలు ఒకపక్క ఇబ్బంది పెడుతుంటే, మరోవైపు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సక్రమంగా తమకు అందడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆధార్ కార్డులో ఫోన్ నంబర్ లేదంటూ పింఛను నిలిపేశారని 65 ఏళ్ల దుగ్గిపోగు విక్టోరియమ్మ వాపోయింది.

బాబురావుతోపాటు సిపిఎం బృందం తాడేపల్లి ముగ్గురోడ్డులో సోమవారం పర్యటించింది. చెత్తపన్ను, నీటి పన్నులు, పెనుభారంగా మారాయని సిపిఎం నేతలకు స్థానికులు తెలిపారు. విద్యుత్ సబ్సిడి ఎందుకు రద్దు చేశారన్నారు. ఇప్పటి వరకు దళితులుగా ఉన్న తాము దళితులు కాకుండాపోయామా అని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్తపన్ను చెల్లించకపోతే పొదుపు గ్రూపుల్లో రుణాలు ఆపేస్తామని, సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని, ఇళ్లల్లో ▶ 2లో

నేడు పల్నాడుకు అమరవీరుల జ్యోతి యాత్ర

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా : అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) జాతీయ మహాసభ నేపథ్యంలో తెలంగాణ సాయుధ రైతంగా పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య స్వగ్రామం కడవెండిలో ప్రారంభమైన అమరవీరుల జ్యోతి యాత్ర మంగళవారం పల్నాడు జిల్లాకు చేరుకుంటుందని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు దాచేపల్లికి చేరుకునే యాత్ర పిడుగురాళ్ల, నరసరావుపేట నుండి వినుకొండకు చేరుతుందని తెలిపారు. యాత్రలో ఎఐకెఎస్ సహాయ కార్యదర్శి కృష్ణ ప్రసాద్, కేంద్ర కమిటీ సభ్యులు టి.సాగర్, రైతు సంఘం నాయకులు ఎం.ప్రకాశన్ మాస్టర్, డి.రవీంద్రన్, కెపి పెరుమాళ్ తదితరులు హాజరవుతారని తెలిపారు. రైతులు, కూలీలు, కౌలురైతులు, ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

బోగస్ కార్డుదార్లపై చర్యలు తీసుకోవాలి

కౌలురైతు సంఘం, సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి - నరసరావుపేట

కారంపూడి మండలం ఒప్పిచర్లలో బోగస్ కౌలురైతు గుర్తింపు కార్డులు పొంది ప్రభుత్వ నగదును కాజేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.రామారావు, వై.రాధాకృష్ణ, సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన జారీ చేశారు. వాస్తవ ▶ 2లో



అధికారులతో మాట్లాడుతున్న జేసీ రాజకుమారి

ధాన్యం కొనుగోలు కంట్రోల్ రూంను సందర్శించిన జేసీ

ప్రజాశక్తి-గుంటూరు

ధాన్యం కొనుగోలులో వివిధ స్థాయిల్లో వచ్చే సమస్యలు, సందేహాలు పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమును జెసి రాజకుమారి సోమవారం సందర్శించారు. ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరగడానికి వీలు లేదని, రైతులు తక్కువ ధరకు మధ్యవర్తులకు విక్రయించుకొని నష్టపోకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. గ్రేడ్-ఎ రకానికి రూ.2060, సాధారణ రకానికి రూ.2040 మద్దతు ధరగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని చెప్పారు. జిల్లాలో మొత్తం 161 రైతు భరోసా కేంద్రాలను 65 క్లస్టర్ పాయింట్లుగా ఏర్పాటు చేసి, ప్రతి కొనుగోలు కేంద్రంలోని సిబ్బందిని, ధాన్యం నాణ్యతా ప్రమాణాలను నిర్దేశించడానికి అవసరమైన సామాగ్రిని సమకూర్చినట్లు చెప్పారు. ఇప్పటికే రైతుల నుండి రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రారంభమైందని, సమస్యలు, సందేహాల పరిష్కారం కోసం రైతులు 94913 92717, 80749 94631, 81421 55808, 97055 77511 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ లక్ష్మీ గిడ్డి, సహాయ మేనేజర్ ఎల్.నరసింహారావు పాల్గొన్నారు.

బోగస్ కార్డుదార్లపై చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

సాగుదారులకు ధ్రువపత్రాలు కావాలంటే భూయజమాని అంగీకార పత్రం కావాలని, కార్డుపై భూయజమాని సంతకం చేయాలని నిబంధనలు పెట్టే అధికారులు అక్రమార్కులకు మాత్రం ఎలా మంజూరు చేశారని ప్రశ్నించారు. దీనిపై ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేయాలని, నగదును రికవరీ చేయాలని కోరారు. చాలా గ్రామాల్లో ఇలాంటి పరిస్థితే ఉందని, 30 శాతం కార్డులు బోగస్ అని కౌలురైతు సంఘం పరిశీలనలో తేలిందని తెలిపారు. వైసిపి ప్రభుత్వం తెచ్చిన కౌలు రైతు చట్టం జీవోను సవరించి అర్జీలు పెట్టుకున్న ప్రతి కౌలు రైతుకు సిసిఆర్ కార్డులు మంజూరు చేయాలని, అర్హుళ జాబితాను రైతు భరోసా కేంద్రాల వద్ద బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.



కార్మికుల హక్కుల పై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి-మేడికొండూరు

కార్మికుల హక్కులు, చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలిని జాతీయ వడ్డెర హక్కుల సాధన సమితి అధ్యక్షులు సంపంగి గోవర్ధన్ అన్నారు. మండలంలోని పేరేచర్లలో సోమవారం కార్మిక వర్కింగ్ కమిటీ రాష్ట్ర కార్యాలయం కార్మికులు చట్టాలు, హక్కులపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగం ఏదైనా కార్మికులందరూ ఐక్యంగా ఉండాలని అన్నారు. బీసీ సంఘ రాష్ట్ర కార్మిక అధ్యక్షుడు బిట్రగుంట బ్రహ్మయ్య మాట్లాడుతూ పనికి తగిన సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వాలు అందుబాటులోకి తెచ్చిన ఇన్సూరెన్స్ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా పుల్లారావు , బీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కార్యదర్శి బత్తల శ్రీనివాసులు, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్లా అంజి అంకమ్మరావు, పత్తి వెంకటేశ్వర్లు, రాజా, జాన్ పేరా, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

'మంచు'కొచ్చిన మృత్యువు

(మొదటి పేజీ తరువాయి)

వేమూరు మండలం జంపని శివారు చెరువు మలుపు వద్దకు చేరింది. అక్కడ మంచుకు రోడ్డు కనిపించక డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో వాహనం రెండు పల్టీలు కొట్టింది. ఏ జరిగిందో తెలుసుకునేలాగానే బొలిశెట్టి పాండురంగారావు (40), పాశం రమేష్ (55), బుడితి రమేష్ (42) అక్కడికక్కడే మృతి చెందారు. క్షతగాత్రుల హాహాకారాలు విన్న స్థానికులు 108 ద్వారా తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందే క్రమంలో బుద్దన పవన్‌కుమార్(25) మృతి చెందాడు. మరో ముగ్గురు పరిస్థితి విషమగా ఉండటంతో గుంటూరుకు తరలించారు. మిగిలిన వారికి తెనాలిలోనే చికిత్స కొనసాగిస్తున్నారు. మృతులు, క్షతగాత్రుల కుటుంబీకుల రోదనలతో ఆసుపత్రి ఆవరణలో బీతావహ వాతావరణం నెలకొంది.

మృతుల కుటుంబాలు,

క్షతగాత్రులకు పరిహారం : మంత్రి జోగి రమేష్

ప్రమాద విషయం తెలుసుకున్న రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ తెనాలి ఆస్పత్రికి చేరుకున్నారు. మృతులు, క్షతగాత్రులు ఆయన సొంత నియోజకవర్గమైన పెడనకు చెందినవారు కావడంతో ఆస్పత్రికి చేరుకుని అక్కడున్న వారిని పరామర్శించారు. మతుల కుటుంబానికి రూ.5 లక్షలు, క్షతగాత్రుల కుటుంబాలకు రూ.50 వేల చొప్పున పరిహారాన్ని చెల్లించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారని చెప్పారు. ఆయన వెంట తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి ఉన్నారు. ఇదిలా ఉండగా క్షతగాత్రులను మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ప్రమాదంపై టిడిపి అధినేత చంద్రబాబునాయుడు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారని చెప్పారు. బాధితులకు పార్టీ అండగా ఉంటుందన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొన్న కారు

ఒకరు మృతి. ఐదుగురికి తీవ్ర గాయాలు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందిన ఘటన కొలనుకొండ హైవే వద్ద సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. విజయవాడ నుండి గుంటూరు వైపు వెళ్లున్న ద్విక్ర వాహనాన్ని వెనకనుండి వచ్చిన కారు ఢీకొని పల్టీలు కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న ఐదుగురిలో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయి. ఘటనా స్థలిని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేశారు.

బట్టల కోసం వెళ్తూ మృత్యువాత

ప్రజాశక్తి-ఫిరంగిపురం

క్రిస్మస్ రోజున వేసుకోవడానికి దుస్తుల కోసమని ఇంటి నుండి బయలుదేరిన యువకుడు ప్రయాణం మధ్యలోనే మృత్యువాత పడ్డాడు. మండల కేంద్రమైన ఫిరంగిపురంలోని శాంతిపేటకు చెందిన పసల ప్రశాంత్ కుమార్ (22) క్రిస్మస్ సమీపిస్తున్న నేపథ్యంలో కొత్త బట్టలకోసమని తన స్నేహితుడైన తలకోల ఆశిష్‌తో కలసి ద్విచక్ర వాహనంపై గుంటూరుకు మధ్యాహ్నం బయటుదేరాడు. చెక్‌పోస్టు వద్దకు రాగానే వెనుక వైపు నుండి టిప్పర్ లారీ ఢీకొట్టడంతో బైక్‌ను నడుపుతున్న ప్రశాంత్ కుమార్ అక్కడికక్కడే మృతిచెందాడు. గాయాలపాలైన ఆశిష్‌ను 108 ద్వారా గుంటూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రశాంత్‌కుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఫిరంగిపురం ఎస్ఐ లక్ష్మీ నారాయణరెడ్డి కేసు నమోదు చేశారు.



ఘటనా స్థలంలో పడివున్న స్వాముల మృతదేహాలు



క్షతగాత్రులను పరామర్శిస్తున్న మంత్రి



ఆసుపత్రి వద్ద రోదిస్తున్న బందువులు

మెరుగుపడని తాగునీటి సరఫరా

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాయని వీటిని సరి చేస్తున్నామని కొంత సమయం వెళ్ల దీస్తున్నారే తప్ప సమస్యను పరిష్కరించడంలో ఇంజినీరింగ్ అధికారులు విఫలం అవుతున్నారు. పరోక్షంగా ప్రజలను తాగునీటిని డబ్బాల రూపంలో కొనుగోలు చేసుకునేందుకు ప్రోత్సహిస్తున్నట్టు కనబడుతోంది. కృష్ణా నదిలో లక్షల క్యూసెక్కుల నీరు వృథాగా సముద్రంలోకి పోతున్నా గుంటూరు నగరంలోని పలు రిజర్వాయర్లకు నీరు పూర్తి స్థాయిలో నిండని పరిస్థితి నెలకొంది. గతంలో రెండు రోజులకు సరిపడా ట్యాంకులు, సంపుల్లో నీటి నిల్వ ఉండేదని, ఇప్పుడు ఏ రోజుకు ఆ రోజు వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని కింది స్థాయి సిబ్బంది వాపోతున్నారు. నగరంలో అన్ని రిజర్వాయర్ల లెవల్స్ ఎప్పటికపుడు పంపుతున్నా పట్టించుకోకపోవడం వల్ల ఒక్క పూటకుసరిపడా నిల్వలు కూడా రిజర్వాయర్లలో ఉండటం లేదని కిందిస్థాయి ఉద్యోగులు చెబుతున్నారు.

గతంలో ఎంత పెద్ద సమస్య వచ్చినా ఒక్క రోజుకు సరిపడానిల్వలు ఉండేవని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని మొత్తం రిజర్వాయరు ఖాళీగా అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. పర్యవేక్షణా లోపం వల్ల కొన్ని ప్రాంతాలకు అవసరానికి మించి ఇవ్వడం, మరికొన్ని ప్రాంతాలకు అరకొరగా సరఫరాచేయడం పరిపాటిగా మారింది. అయితే నగర కమిషనర్‌కు మాత్రం అధికారులు తప్పుడు నివేదికలు ఇస్తున్నట్టు తెలిసింది. నెల రోజులుగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో నీటి సమస్య ఉంటే మేయర్, ప్రజా ప్రతినిధులు, కమిషనర్ సంబంధిత ప్రాంతాలను సందర్శించకపోవడానికి ఇంజినీరింగ్ అధికారులు అంతా బాగుందని తప్పుడు నివేదికలు ఇవ్వడమే కారణమని తెలిసింది. ఈ అంశంపై కొంత మంది ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లినట్టు తెలిసింది.

డిఇఒ ఆఫీసు వద్ద యుటిఎఫ్ మెరుపుధర్నా

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులకు ఉపయోగం లేదని చెప్పినా ప్రభుత్వం చెవికి ఎక్కించుకోవట్లేదని విమర్శించారు. సాధారణ బదిలీలు, ప్రమోషన్లు నిర్వహించలేకపోవటం ప్రభుత్వ వైఫల్యమన్నారు. విల్లింగ్ ఇచ్చిన ఉపాధ్యాయులకు తక్షణమే ప్లేస్‌మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల విభాగం ఛైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వ సంస్కరణలు విద్యార్థులకు ఎలాంటి ఉపయోగాన్నీ ఇవ్వట్లేదని విమర్శించారు. 1వ తేదీన జీతాలు సైతం చెల్లించలేకపోతున్నారన్నారు. ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఇఒకు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, యం.కళాధర్, నాయకులు జి.వెంకటేశ్వర్లు, సిహెచ్.ఆదినారాయణ, ఎమ్‌డి.షకీలాబేగం, జి.వెంకటేశ్వరరావు, ఎం.గోవిందయ్య, ఎం.గురుబ్రహ్మం, రంగారావు, బి.ప్రసాదరావు పాల్గొన్నారు.



డిఇఒకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు



ఓటు హక్కుపై వివరిస్తున్న తహశీల్దార్ పి.రత్నం

వివిఐటిలో ఓటు హక్కుపై అవగాహన

ప్రజాశక్తి తెనాలి

వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సోమవారం విద్యార్థులకు ఓటుహక్కు పై అవగాహన కల్పించారు. ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గన్న పెదకాకాని మండల తహశీల్దార్ పి.రత్నం మాట్లాడుతూ 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతిఒక్కరూ ఓటుకు అర్హులేన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు విలువ గొప్పదన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వై మల్లికార్జున రెడ్డి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఎన్‌ఎస్‌ఎస్ అధికారి డాక్టర్ ఐ.ఎల్.జె భక్తసింగ్, పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

మహిళల హక్కులూ మానవ హక్కులే

ప్రజాశక్తి-గుంటూరు

మహిళల హక్కులూ మానవ హక్కులేనని ఐద్వా నగర కార్యదర్శి ఎ.కళ్యాణి అన్నారు. ఐద్వా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక కోబాల్డ్ పేటలో సోమవారం హింసా వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ బాబాలు మహిళలను కించపరిచే విధంగా వారి వస్త్రధారణపై వ్యాఖ్యానించటం తగదన్నారు. రోజురోజుకీ మహిళలపై, చిన్నారులపై అత్యాచారాలు ఎక్కువైపోతున్నాయని, వీటిని అరికట్టాలని డిమాండ్ చేశారు. నగర అధ్యక్షురాలు జి.రమణ, కోబాల్డ్‌పేట ఏరియా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కోటేశ్వరి, మన్నెమ్మ, పిచ్చమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

భారాల మోత.. పథకాల కోత..

(మొదటి పేజీ తరువాయి)

పోగుబడిన చెత్తను తీసుకెళ్లబోమని, సచివాలయ సిబ్బంది ద్వారా బెదిరిస్తున్నారని మండిపడ్డారు. చెత్తపన్ను చెల్లించకపోతే సామాజిక పింఛన్లలో కట్ చేసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా తాడేపల్లిలోనే ఇంటి పన్నులు ఎక్కువగా వసూలు చేస్తున్నారని, అనధికార ఆక్రమణల పేరుతో వందశాతం పన్ను పెంచారని సిపిఎం బృందానికి తెలియజేశారు. ఇళ్ల పట్టాలు ఇస్తామని, రిజిస్ట్రేషన్ చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి నేడు భూముల క్రమబద్ధీకరణ పేరుతో ఇంటికి లక్ష రూపాయల చొప్పున కడితేనే పట్టాలిస్తామని అధికారులు నోటీసులిచ్చి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారని ఆవేదనకు గురయ్యారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నివాసానికి కూటవేతు దూరంలోనే ప్రజాగ్రహం పెల్లుబికుతోందన్నారు. ఎన్నికల ముందు హామీలిచ్చిన వారు ఇప్పుడు వివిధ రకాల పన్నులు పెంచి ప్రజల ఉసురు తీస్తున్నారని విమర్శించారు. రైల్వే స్థలాల్లో నివాసముంటున్న పేదల మెడపై కత్తి వేలాడుతూనే ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రేషన్‌డిపోల ద్వారా ఇస్తున్న పంచదార కోత పెట్టారని, కందిపప్పు సరఫరా అసలే నిలిచిపోయందని, ఇతర సరుకులేవీ ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలను పౌరసేవలు అందించే సంస్థలుగా కాకుండా, పన్నుల పేరుతో ప్రజలను పీడించే సంస్థలుగా మార్చారని విమర్శించారు. ఎస్సీలకు విద్యుత్ రాయితీలు పునరుద్ధరించాలని, చెత్త పన్ను రద్దు చేయాలని లేదంటే తాడేపల్లిలో ప్రజాఆందోళన చేపడతామని హెచ్చరించారు. కేరళ ప్రభుత్వం మాదిరిగా 11 రకాల నిత్యావసర సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, నాయకులు వి.దుర్గారావు, ఎస్.ముత్యాలరావు, డి.విజయబాబు, కె.వెంకటయ్య, ఎం.లీలమ్మ, జి.గోపమ్మ పాల్గొన్నారు.



ద్విచక్ర వాహనాల చోరీ కేసులో అరెస్టు

ప్రజాశక్తి-ఈపూరు: ద్విచక్ర వాహనాలు అపహరించిన వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద నుండి 11 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సీఐ ఎస్ రమేష్ బాబు, ఎస్ఐ విప్పర్ల వెంకట రావు తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని అంగలూరుకు చెందిన చిట్టేటి శ్రీహరి చెడు వ్యసనాలకు బానిసై దొంగతనాలు చేయడం అలవాటుగా మార్చుకున్నాడు. ద్విచక్ర వాహనాలు చోరీ చేయడంలో శ్రీహరి సిద్ధ హస్తుడు. ఈ క్రమంలో పల్నాడు జిల్లాలో తొమ్మిది, బాపట్ల జిల్లాలో ఒకటి, గుంటూరు జిల్లాలో ఒక ద్విచక్ర వాహనాన్ని అపహరించాడు. అనుమానంతో చిట్టెటి శ్రీహరి కోసం వెతుకుతుండగా అంగలూరు సమీపంలోని తిరుమల దేవుని తండా వద్ద వాహనాల తనిఖీలో అదుపులోకి తీసుకొని విచా రణ చేశారు. ద్విచక్ర వాహనాలు చోరీ చేసినట్లు అంగీకరించాడని పోలీసులు తెలిపారు. నిందితునిపై పలు పోలీస్ స్టేషన్లలో గతంలో ద్విచక్ర వాహనాల చోరీకి సంబంధించి ఎనిమిది కేసులు ఉన్నట్లు చెప్పారు. శ్రీహరిని పట్టుకునేందుకు కృషి చేసిన కానిస్టేబుళ్లు లక్ష్మణ్,రాజులను సీఐ ఎస్.రమేష్ బాబు అభినందించారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

ముగ్గురికి తీవ్ర గాయాలు



ప్రజాశక్తి -మేడికొండూరు

రోడ్డుపై ఎదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు బలంగా ఢీకొని, ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ సంఘటన మండలంలోని వెలవర్తిపాడు రోడ్డులో సోమవారం తెల్లవారుజామున జరిగింది. మేడికొండూరు కు చెందిన తుపాకుల వెంకటేశ్వర్లు తన ద్విచక్ర వాహనంపై వెలవర్తిపాడుకు వెళుతున్నాడు. అదే సమయంలో సిరిపురం గ్రామా నికి చెందిన రామా దుర్గారావు, నారాయణల వాహనం అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద సంఘటనలో రామ దుర్గారావు, నారాయణ, వెంకటేశ్వర్లు కు తీవ్ర గాయాలయ్యాయి. 108 సిబ్బంది ఈఎంటి ప్రవీణ్, పైలెట్ సుబ్బారావులు ప్రాథమిక చికిత్స నిర్వహించి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నదిలో గుర్తుతెలియని మృతదేహం

ప్రజాశక్తి-తాడేపల్లి

కృష్ణానదిలో కనకదుర్గమ్మ వారధి 17వ కానా వద్ద గుర్తుతెలియని పురుషుని మృతదేహాన్ని తాడేపల్లి పోలీసులు సోమవారం గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మంచు ప్రభావం .. తప్పిన ప్రమాదం



అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకుపోయిన ప్రిన్సిపల్ కారు

ప్రజాశక్తి -మేడికొండూరు

మంచు ప్రభావంతో రోడ్డు పక్కకు కారు దూసుకుపోయిన ఘట నలో పెను ప్రమాదం తప్పింది. ఈ సంఘటన మండలంలోని మండలం లోని సత్తెనపల్లి రోడులోని గుండ్లపాలెం పెట్రోల్ బంకు సమీపంలో సోమవారం ఉదయం జరిగింది. సిరిపురం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎం.నాగలక్ష్మి గుంటూరు నుండి సిరిపురం కారు లో బయలుదేరారు. మార్గమధ్యంలో ప్రయాణిస్తుండగా మంచు ప్రభా వంతో కారు అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకుపోయింది. అదృష్టవశాత్తు రోడ్డు పక్కన కాలువలో చెట్లు ఉండడంతో వేగంగా వెళ్ళిన కారు అక్కడే నిలిచిపోయింది.

ఫోన్ తీసుకుని.. పే చేసుకుని..

ప్రజాశక్తి - కొల్లిపర

తన సెల్‌ఫోన్ మర్చిపోయానంటూ వ్యాపారి నుండి మొబైల్‌ఫోన్ తీసుకొని ఫోన్ పే ద్వారా రూ. 22,500 స్వాహా చేసిన ఘటన మండల పరిధిలోని తూములూరులో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. బాధితురాలు షేక్ గౌసియా కథనం మేరకు సిమెంట్ కొనుగోలు నిమిత్తం వాటి ధరలు తెలుసుకొని 'మీ ఫోన్ పే నెంబర్‌కు నగదు పంపిస్తాన' నంటూ నమ్మబలికాడు. 'నా ఫోన్ పే నెంబర్ కు రూపాయి పంపించాడు. పిన్ నెంబర్ గుర్తుపెట్టుకొని సిమెంట్ కట్టలు తీసుకొచ్చేందుకు లోపలికి వెళ్ళగా తన ఫోన్ పే నెంబర్ నుండి రూ.22,500 అతని ఫోన్ పేకు పంపించమని వెళ్ళిపోయాడు. కొద్ది నిమిషాల్లో నగదు డ్రా చేసినట్లు మెసేజ్ రావడంతో నిందితుడి కోసం చుట్టుపక్కల గాలించగా ఆచూకీ దొకపోవడంతో పోలీసులను ఆశ్ర యించినట్లు బాధితురాలు షేక్ గౌసియా తెలిపారు



మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి :	23,839
మిర్చి ఎగుమతి :	23,444
మిర్చి నిల్వ :	10,917

మిర్చి ధరలు

	రూపాయలలో
334	8000 - 24000
నెం.5	10000 - 21000
341	12000 - 24000
4884	12000 - 16800
సూపర్ -10	13000 - 24000
నాన్ ఎసి	
తేజ	9000 - 22000
బడిగె	13000 - 27000
దేవనూరు డీలక్స్	10000 - 25200
తాలుకాయలు	4,500 - 13,000
ఎసి	
334	13000 - 25000
నెం.5	25000 - 26000
341	17000 - 22000
తేజ	12500 - 22500
బడిగె	3200 - 25000
దేవనూరు డీలక్స్	15000 - 26000
తాలుకాయలు	7,000 - 12,000

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SMECC 18/1, అరండల్‌పేట, గుంటూరు వారి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వారి ఉత్తర్వుల మేరకు తెలియజేయునది ఏమనగా గంటూరు, గుజ్జనగుండ్ల కాపురస్తురాలు షేక్ మస్తాన్ వలి గారి భార్య మోబీనాఖాన్ గారు నా క్లయింట్ నుండి ఋణము కోరి షెడ్యూల్ ఆస్థికి సంబంధించిన లింకు దస్తవేజు నెంబరు 9580 /1993 తన ఇంటి నుండి గుంటూరు రిజిస్ట్రారు ఆఫీసుకు ఆటోలో ప్రయాణించు చుండగా, పోయినది అని తెలిపి సదరు విషయమై పోలీసు వారికి నివేదిక ఇవ్వగా వారు దస్తవేజు దొరక లేదని ది. 26. 02. 2022సర్టిఫికేట్ జారిచేసినారు దస్తావేజు నెం. 9580 /1993 గలఆస్తిపై ఎవ్వరి కైనా, ఏవైన క్లెయిమ్ లు,హక్కులు, అభ్యంతరాలు ఉంటే దిగువ వారికి లేదా నా క్లయింట్ బ్యాంక్ తో ఈ నోటీసు తేది నుండి 7రోజులలోపు వారి అభ్యంతరములు తెలుపు కొనవలసినది. గడువు కాలములోఎటువంటి క్లెయిమ్‌లు,చార్జీలు, అభ్యంతరము లు రాని యెడల, ఆస్థి నిష్పేచిగా భావించి, షేక్ మస్తాన్ వలి గారి భార్య మోబీనా ఖాన్ గారికి ఋణము మంజూరు చేసెదను **షెడ్యూల్** గుంటూరు డి. కొరిటిపాడు సబ్ డి, గుంటూరు, గుజ్జనగుండ్లలో కొరిటిపాడు డి.నెం. 282లో డోర్ నెం.1-8-34,1అసెస్‌మెంట్ నెం.1021000123, 78.3/9 చ.గ.లు లేదా 65.46 చ.మీ.ల విస్తీర్ణంలో ఉన్న స్థలం మరియు పెంకుటిల్లు **హద్దులు** **తూర్పు :** పఠాన్ చిన్న బాజిత్ ఖాన్ ఆస్థి 19'0", **దక్షిణం:** పఠాన్ చిన్న బాజిత్ ఖాన్ యొక్క ఆస్థి మరియు షెడ్యూల్ ఆస్తి మధ్య ఉమ్మడి గల్లీ 47'0", **పశ్చిమం:** మున్సిపల్ బజార్ 14'0" **ఉత్తరం:** పఠాన్ ఖాజా వలి ఆస్థి 47'0" పై హద్దులలో 78.3/9 చ.గ.లు లేదా 6546 చ.మీ.లలో పెంకుటిల్లు యావద్విశిష్టములతో సహా.

ఇట్లు : **దేశిరాజు వెంకట సాయినాథ్, అడ్వకేట్**
మారుతీకృపా, 5వ లైను, అరండల్‌పేట, గుంటూరు
సెల్ : 9440181424

CHANGE OF NAME

I, **MEDARAMETLA SESHAGIRI RAO** S/o Venkata Kotaiah, Age 54, Resident of Flat No.3, N.G.O. Colony, 2nd Line, Narasaraopet Town- 522601, Palnadu Dist. A.P. In my Andhra University Matriculation Certificate bearing Reg. No. 6443, my name shows as **SESHAGIRI RAO MEDARA**. But in my Aadhar, Pan, Voter Cards my name shows as **MEDARAMETLA SESHAGIRI RAO.** Both are one and same i.e. my self. Here after my name known as **MEDARAMETLA SESHAGIRI RAO.**

మహారాజశ్రీ గుంటూరు 2 వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S 1277/2020

Between: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్యామలా నగర్ బ్రాంచి, గుంటూరు ...వాది
అండ్
మద్దాళి నాగేశ్వరావు మరియు వగైరాలు ...ప్రతివాదులు

D1:మద్దాళి నాగేశ్వరావు S/o రామ లింగేశ్వరావు, R/o. D.No.5-20-18/A, శ్రీ వెంకటేశ్వర భాలకుటీర దగ్గర, 2/15 బ్రాడీపేట, గుంటూరు
D2:సూరపరాజు మధురవాణి W/o ధనుంజయరావు, స్కూల్ టీచర్, నారాయణ కాన్సెప్ట్ స్కూల్, Flat No.2, T.S.R ఎనక్లేవ్, 12వ లైను, శ్యామలానగర్, గుంటూరు.

పై కోర్టులో పై నెంబరు దావాను మాకు రావలసిన లోన్ బాకీ వసూలు నిమిత్తం, ప్రతివాదులపై దావా దాఖలు చేసి, 1, 2 ప్రతివాదులకు కోర్టు ద్వారా చాలా పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు నోటీసు నిమిత్తం పేపరు ప్రకటన ద్వారా ది.12-12-2022న కు వాయిదా వేసి ఉన్నారు. కావున ది.12-12-2022న ఉదయం 10-30 గంటలకు పై కోర్టులో మీరు గాని, మీ తరపున మీ లాయరు గారు గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

ఇట్లు
శ్రీ మట్టుపల్లి వెంకట సుబ్బారావు,
వాది తరపు న్యాయవాది,
అరండల్‌పేట,
9వ లైను, గుంటూరు.

మహారాజశ్రీ ఒంగోలు జిల్లా జడ్జి వారి కోర్టులో
MVOP:181/2021

కందేపి తేజ వగైరాలు ..... **పిటిషనర్లు**
వర్సెస్
బాషా షేక్ వగైరాలు ....**రెస్పాండెంట్స్**
టు
R1) బాషా షేక్ తండ్రి ఫకృద్దిన్ ముస్లిం, వయస్సు 38 సం. నివాసం Door నెం : 13-8-4, ఇస్లాంపేట, నరసరావుపేట, గుంటూరు జిల్లా

పై నంబరు పిటిషన్ యందు పిటిషనర్లు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచుండుట చేత మీకు పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు జారీ చేయుటకు శ్రీ కోర్టు వారు తేది 28-12-2022 కి వాయిదా వేశారు కావున వాయిదా రోజు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై కోర్టులో మీరు స్వయంగా గాని లేదా అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలయును లేని యెడల మీ పరోక్ష మందు విచారించి తీర్మానించ బడునని ఇందుములముగా తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
చింతం వెంకటరామిరెడ్డి
న్యాయవాది,ఒంగోలు

దావా సమను
మహారాజశ్రీ గా" సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ. యస్.184/2014

బిట్వీన్:
షేక్ మెహర్ జాన్ వగైరాలు .... వాదులు
మరియు
షేక్ యూసఫ్ వగైరాలు..... ప్రతివాదులు
టు:
6వ ప్రతివాది:
షేక్ సిలారు బి భర్త : షేక్ పెద బూరి సైదా
7వ ప్రతివాది:
షేక్ బాజి, తండ్రి :షేక్ పెద బూరి సైదా, బైక్ మెకానిక్. వీరిద్దరి నివాసం : డోర్ నం.: 23-7-86, మహబూబ్ నగర్, అచ్చంపేట రోడ్, సత్తెనపల్లి టౌన్, గుంటూరు జిల్లా.

పై వాదులు దావాలోని ప్రతివాదులపై దావా దాఖలు చేసియండగ 6,7 వ ప్రతివాదులు అయిన మీకు కోర్ట్, పోస్ట్ ద్వారా అనేకసార్లు దావా సమన్లు మీ నివాస స్థలమైన అడ్రస్ కు పంపిన దావా సమన్లు తీసుకోకుండా ఉద్దేశపూర్వకంగా త్రిప్పి పంపుచున్నం దున ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియచేయుటకు పై కోర్ట్ వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందుపై అక్షేపనులున్న యెడల ది.04-01-2023 న ఉదయం గం" 10:30 ని. లకు ఖుద్దునగని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మనవి చేసుకోవలసినది. లేని యెడల సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియచేయడమైనది.

(కోర్ట్ వారి ఉత్తర్వుల ప్రకారం ది.07-12-2022 లోపు ఈ ప్రకటన చేయటమైనది)

వాయిదా : 04-01-2023
(6, 7 వ ప్రతివాదులు హాజరు కావాల్సిన తేదీ)

సందేపోగు బాబురావు
సత్తెనపల్లి **వాదులు తరపు అడ్వకేట్**
తేదీ:05-12-2022 **సత్తెనపల్లి.**

దస్తావేజులు పోయినవి

నా యొక్క స్థిరాస్తి ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెం.879/1986రు చిలకలూరిపేట స.రి. కార్యాలయములో రిజిష్టరు కాబడిన ఒరిజినల్ దస్తావేజు కాగితాలు తీసుకొని చిలకలూరిపేటలోని నా నివాసము నుండి నరసరావుపేటలోని ఆర్.డి.వో. కార్యాలయమునకు వెళ్ళుచుండగా, నరసరావుపేట పట్టణము సమీపములో మార్గమధ్యలో పోయినవి. దస్తావేజులు దొరికిన వారు దయచేసి క్రింది అడ్రసు నందు తెలుపగలరని మనవి.

షేక్ బుడే, తండ్రి మదార్‌షరీఫ్,
డోర్ నెం.32-670,
సుభానినగర్, చిలకలూరిపేట,
పల్నాడు జిల్లా. సెల్.9603564648.

మహారాజశ్రీ గుంటూరు 3 వ అదనపు జిల్లా కోర్టులో
A.S 60/2019

Between:
నేరేళ్ళ రాగప్రసాద్ ....అప్పీలెంటు
మరియు
వక్కలగడ్డ కామేశ్వరమ్మ మరియు వగైరాలు ....రెస్పాండెంట్సు

R4: నేరేళ్ళ రాజారావు, తండ్రి లేట్ సుబ్బారావు, C/o సాయి బుక్‌స్టాల్ పూజసామగ్రి, K.P.H.B కాలనీ, హైదరాబాదు.
R11: చుండూరు పార్వతిదేవి, W/o వెంకటేశ్వర్లు, R/o గుండాలపాడు, వయా సాతులూరు, ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా.
R13: చలువాది శేషారత్నం W/o మోహన్ రావు, R/o D.No 2-6-68, 3వ లైను, స్తంభాల గరువు, గుంటూరు పట్టణం.

లోగడ గుంటూరు 4 వ అదనపు సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో O.S 742/2011 నెంబరు గల దావాను దాఖలు చేయగా శ్రీ కోర్టు ది.24-1-2019న డిక్రి ఇచ్చియున్నారు. సదరు డిక్రి మరియు జడ్జిమెంటు పై, పై కోర్టులో అప్పీలు దావా దాఖలు చేసి R4, R11, R13 రెస్పాండెంటులకు కోర్టుద్వారా 3 పర్యాయములు నోటీసులు పంపినను. నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తం ది.16-12-2022న కు వాయిదా వేసి యున్నారు. కావున ది.16-12-2022న ఉదయం 10-30 గంటలకు పై కోర్టులో మీరు గాని, మీ తరపున లాయరు గారు గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

ఇట్లు
శ్రీ మట్టుపల్లి వెంకట సుబ్బారావు,
అప్పీలెంటు తరపు న్యాయవాది,
అరండల్‌పేట,
9వ లైను, గుంటూరు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి :: తెనాలి
ఓ.యస్.నెం. 761/2021

బిట్వీన్ :
షేక్ ఖదీర్ అహమ్మద్ ... వాది
ఎదిరి
మెసర్స్ తిరుపతి సిరామిక్స్ మేనేజింగ్ పార్టనర్ వడ్లమూడి ఆంజనేయ ప్రసాద్ & ఇతరులు ... ప్రతివాదులు

టు:
1. మెస్సర్స్ తిరుపతి సిరామిక్స్ మేనేజింగ్ పార్టనర్ (1వ ప్రతివాది), వడ్లమూడి ఆంజనేయ ప్రసాద్, తండ్రి : పాపా నాయుడు, హిందూ, 58 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 18-8-3/2, మధురానగర్, తిరుపతి.
2. వడ్లమూడి ఆంజనేయ ప్రసాద్, (2వ ప్రతివాది) తండ్రి : పాపా నాయుడు, హిందూ, 58 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 18-8-3/2, మధురానగర్, తిరుపతి.
3. వడ్లమూడి పార్వతి (3వ ప్రతివాది), భర్త వడ్లమూడి ఆంజనేయ ప్రసాద్, హిందూ, 53 సం॥లు, గృహిణి, డోర్ నెం. 18-8-3/2, మధురానగర్, తిరుపతి.

సదరు దావా నందు మీరు 1 నుండి 3 ప్రతివాదులు అయి వున్నారు. సదరు పై దావా ప్రోనోటు బాకీ వసూలు నిమిత్తం తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టునందు దావా పెండింగ్‌లో వున్నది. దరిమిలా సదరు దావాలో మిమ్ములను ప్రతివాదులుగా దాఖలు చేసి మీకు కోర్టువారు నోటీసులు పంపినను తీసుకొనక, జారీ అవ్వక, కాలయాపన జరుగుచున్నందున సదరు కోర్టువారి ఆర్డరు ప్రకారం 1 & 3 ప్రతివాదులు అయిన మీకు పేపరు ప్రకటన ద్వారా కోర్టు నోటీసు ది. 07-12-2022న వాయిదా గలదని తెలియజేయడ మైనది. సదరు వాయిదా ది.07-12-2022న 1 నుండి 3 ప్రతివాదులు అయిన మీరు కాని, లేక మీ అడ్వకేటు గారి ద్వారా గానీ పై తెల్పిన కోర్టులో ఉదయం 10-30 గం.లకు హాజరు కానిచో మిమ్ములను కోర్టువారు పిలిచి మీకు పరోక్షమున దావాను తీర్మానించి తదుపరి ఉత్తర్వులు జారీ చేయబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదాతేది: 07-12-2022

యం.ఏ.హమీద్ బేగ్,
వాది తరపు న్యాయవాది,
కొత్తపేట, తెనాలి.

స్పందన వినతులపై జవాబుదారీగా ఉండాలి

ప్రజాశక్తి-నరసరావుపేట

ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో వచ్చిన వినతుల పట్ల పోలీసు అధికారులు జవాబుతారీతనంగా ఉండాలని పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి పోలీసు సిబ్బందిని ఆదేశించారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట ఎస్పీ కార్యాలయంలో సోమ వారం జరిగిన స్పందన కార్య క్రమంలో పాల్గొని ఫిర్యాదిదారుల నుండి అర్జీలు స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేటి స్పందన కార్యక్రమంలో ప్రతి ఫిర్యాదు దారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి,నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించ డానికి కృషి చేయాలని ఆదేశించారు. డిఎస్పీలు విజయ భాస్కర్ రెడ్డి,విజయ భాస్కర్ రావు, రవిచంద్ర, షేక్. షరీఫుద్దీన్, జయ రాం ప్రసాద్,సీఐ సుభా షిణి, ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.



అర్జీదారులతో మాట్లాడుతున్న ఎస్పీ రవి శంకర్ రెడ్డి

పంట కాల్వ గురించి అడిగితే దాడి



ప్రభుత్వ పంట కాలువను పూడ్చి నీరు రాకుండా అడ్డుకట్ట వేయడాన్ని ప్రశ్నించానని, ఎండిపోతున్న పంటకు నీరు పెట్టేందుకు అడ్డుకట్ట తొలగించా నన్న కోపంతో అగ్ర వర్ణాలకు చెందిన సందిరెడ్డి అశోక్ దాడి చేసి గాయ పరిచాడని మండల కేంద్రం నాదెండ్లకు చెం దిన కౌలు రైతు కోటా యాకోబు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దీనిపై నాదెండ్ల పోలీస్‌స్టేషన్‌లో ఎస్టి,ఎస్సి కేసు పెట్టినా పోలీసులు నింది తుడిని అరెస్ట్ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఇది అదు నుగా తీసుకొని తమపై బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఫిర్యాదులో తెలిపారు.

అత్త, తోడికోడలుని అరెస్ట్ చేయట్లేదు..



గర్భిణి అని కూడా చూడకుండా కడుపులో ఆడపిల్ల ఉందని తెలుసుకున్న అత్తింటి వారు అందరూ కలిసి అన్యాయంగా తన అన్న కుమార్తె శ్రావణిని విషం ఇచ్చి చంపారు. దీనిపై రొంపిచర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా భర్త గాడిపర్తి వేణు,అతని అన్న, తం డ్రిని రిమాండ్ కు తరలించి అత్త, తోడికోడలుని అరెస్ట్ చేయకుండా రాజకీయ ప్రోదల్భంతో కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని శ్రావణి బాబాయి కిలారు రాంబాబు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. లింగ నిర్ధారణ చేసిన హాస్పిటల్ పై కూడా చర్యలు తీసు కోలేదని చెప్పారు. గర్భిణి శ్రావణిని చంపిన వారిపై చర్యలు తీసుకోవాలని తన అన్న(మృతురాలి తండ్రి) పేదవాడు కావడంతో డబ్బు ఆశ చూపిస్తున్నారని డబ్బు తీసుకొని కేసు వాపసు తీసుకోవాలని ఒత్తిడి చేస్తు న్నారని తెలిపారు. శ్రావణి కి జరిగిన అన్యాయం ఏ మహిళకు జరక్కుండా నింది తులను శిక్షించాలని ఫిర్యాదు చేశారు.

స్నేహితుడి మోసం..



'నేను ప్రభుత్వ ఉద్యోగిని కనుక నాపై కాంట్రాక్ట్ వర్క్ తీసుకోవడం కుదరదని, నా పేరుపై టెండర్ తీసుకొన్న స్నేహితుడు రెంటచింతల మండలం లైన్ మెన్ శ్రీరామదాసు శ్రీనివాసాచారి, మరో వ్యక్తి కె.రెడ్డి పుల్లారెడ్డిలు' మోసం చేశారని రెంటచింతల మండలం కత్తెరపల్లి బిక్ష మాచార్యులు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఎలక్ట్రికల్ కాంట్రాక్టు వర్క్ లు నా పేరుపై చేస్తానని నాకు నెలకు రూ.10 వేలు ఇస్తానని నాతో పలు పత్రాలపై సంతకాలు చేయించుకున్నారు. నాకు ఒక్క రూపాయి ఇవ్వకపోగా, చేసిన వర్కుల తాలూకా టాక్స్‌లు చెల్లిం చకపోవడంతో ఆదాయ పన్ను శాఖాధికారులు నా ఇంటి చుట్టూ తిరుగుతున్నారు. రూ 3.70 లక్షల నగదు చెల్లించకపోతే చర్యలు తీసు కుంటామని హెచ్చరిస్తున్నారని, న్యాయం చేయాలని కోరారు. రోజు వారీ కూలీ పనులు చేసుకుంటేనే కుటుంబం గడుస్తుందని, ఆదాయ పన్ను శాఖాధికారులు ఫోన్ చేసి చెప్పిన చోటుకి రావాలంటూ ఇబ్బంది పెడుతున్నారని.. తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు.

బంగారం కాజేశాడు



అనారోగ్యంతో భార్య 30 ఏళ్ల కిందట మృతి చెందింది. చెల్లెలు, నేను కలిసి నాదెండ్లలో ఉంటున్నాము.గత ఏడాది మార్చి నెలలో చెల్లెలు చనిపోయింది. ఈ క్రమంలో గుంటూరులో ఉంటున్న నా కుమార్తె అనారోగ్యంతో చికిత్స పొందుతున్న నేపథ్యంలో చూసి వద్దామని ఇంట్లో ఉన్న బంగారు వస్తువులతో బయలుదేరా. సమీప బంధువు నల్లమోతు శేషయ్య బంగారంతో ప్రయాణం ఎందుకు దీనిని భద్రపరిచి, నువ్వు తిరిగి రాగానే ఇస్తానని నమ్మబలికాడు. కొన్ని రోజులు బ్యాంకులో ఉన్నాయని చెప్పి, కొన్ని రోజుల తర్వాత అదే మాదిరి రోల్డ్ గోల్డ్ నగలు చేయించి ఇచ్చాడు. 'నువ్వు ఇచ్చిన బంగారమే నీకు ఇచ్చాను నా కేమీ సంబంధం లేదు' అని అంటున్నాడని రూ. 2 లక్షల నోటు బాకీ ఉన్నాడని, అవి కూడా ఇవ్వకుండా మోసం చేస్తున్నాడని, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని మండల కేంద్రం నాదెండ్లకు చెందిన వృద్ధుడు నల్లమోతు వీరయ్య ఫిర్యాదు చేశారు. న్యాయం చేయాలని కోరారు.

కన్న కూతురితో ప్రాణహాని..



ఒక కుమార్తె, ఒక అంధవికలాంగుడైన కొడుకు. కూతురిపై ఆశలు పెట్టుకొని తగిన వాడిని చూసి వివాహం జరిపించాము. కొన్నాళ్ళకు తల్లి మంచాన పడడంతో మృతి చెందే వరకు సపర్యలు చేసిందని నరసరావుపేట మండలం లింగంగుంట్లలో ఉన్న 2 పోర్షన్ల ఇంటిని కుమారుడి తదనంతరం కూతురికి చెం దేలా రాయగా భర్తకు విడాకులు ఇచ్చి అక్రమ సం బంధం పెట్టుకొని అతని అండతో అంధ తమ్ముడుని వద్దన్నని కూడా చూడకుండా మమ్మల్ని ఇంటి నుండి గెంటి వేసిందని గుంటూరు ఇరిగేషన్ డిపార్టుమెంట్ లో క్లర్క్ గా పని చేస్తున్న కుమార్తె రాణి సంపత్ కుమారిపై తండ్రి అడవాలా కోనయ్య ఫిర్యాదు చేశారు. మమ్మల్ని గెంటి వేసి ఇళ్లు స్వాధీనం చేసుకుందని, తమ్ముడిని చంపేస్తే ఇంటిపై సర్వ హక్కులు వస్తాయని ప్రియుడితో కలిసి కుట్రలు పన్నుతోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. కూతురి నుండి ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని ఒక పోర్షన్ ఇంటిని అమ్ముకునేలా తమకు సహకరించి తమకు బతుకుదెరువు కల్పించాలని ఎస్పీని వేడు కున్నారు.

అత్త, ఆడపడుచుల వేధింపులు



పెళ్ళై రెండేళ్లు. రెండు నెలల క్రితం భర్త మాబుజాని కిడ్నీ సంబంధిత వ్యాధితో మృతి చెందాడు. ఇరు కుటుంబాలకు చెందిన పెద్దలు భర్తకు చెందిన రెండు ఇళ్లలో ఒక ఇంటిని నాకు, బిడ్డకు ఆదరువుగా ఉండాలని నాపేరుపై ఒక నెలలో రిజిస్ట్రేషన్ చేస్తామని అత్త, ఆడబిడ్డ, మరిది అగ్రిమెంట్ చేశారు. ఇప్పుడు రిజిస్ట్రేషన్ చేయ కుండా ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోవాలని బెదిస్తున్నారని వికలాం గురాలిని, భర్తను కోల్పోయిన అభాగ్యురాలిని అని కూడా చూడకుండా ఇబ్బందులు పెడుతున్నారని న్యాయం చేయాలని పిడు గురాళ్ల కు చెందిన తల్లిదండ్రులతో పట్టణంలోని బాబాపేటకు చెం దిన షేక్ హుస్సేన్ బి ఫిర్యాదు చేశారు.

సత్తెనపల్లిని ఆవరించిన మంచు దుప్పటి

కమ్మేస్తున్న పొగమంచు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో చలితీవ్రత పెరుగుతోంది. మంచుకురవడం కూడా ప్రారంభమైంది. గత రెండు రోజులుగా ఉదయం 9 గంటల వరకు సూర్యుడు కన్పించకుండా ఎటు చూసినా మంచుతెరలు కన్పిస్తున్నాయి. జాతీయ రహదారిపై మంచు వల్ల ఎదురుగా వస్తున్న వాహనాలుకూడా కనబడక డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారు. ఈనేపథ్యంలో వేమూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. మంచు వల్ల చిన్నారులు, వృద్ధులు ఉదయాన్నే బయటకు రావడానికి ఇబ్బంది పడుతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యా ర్థులకు మఫ లర్లు, స్వెట్టర్లు వేసి పంపించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మంచువల్ల క్రీడాప్రాంగణాల్లో వాకర్స్ సంఖ్య తగ్గు తోంది. మంచులో బయటకు రావడం వల్ల వృద్దులకు ఆరోగ్య సమస్యలు వస్తుండటంతో చాలా మంది బయటకు రావడానికి ఇబ్బంది పడుతున్నారు. రాత్రి 10 గంటలకు మంచు కురవడం ప్రారంభం అవుతోంది. ఉదయాన్నే పొలాలకు వెళ్లే వ్యవ సాయకార్మికులు, ఉద్యోగాలకు వెళ్లే వారు మంచులోనే పలు జాగ్ర త్తలతో తరలి వెళ్లడం కనిపించింది. మంచులో తిరగడం వల్ల నిమోనియా రోగులకు, పిల్లలకు ఆస్మా సమస్యవస్తోందని చెబుతున్నారు. చలి తీవ్రత, పొగ మంచుతో పాటు జిల్లాలో మధ్యాహ్నం వరకు చాలా ప్రాంతాల్లో ఎండ రాకుండా మూగ ఎండ కాస్తోంది. పగటి సమయంలో కూడా ఉష్ణోగ్రతలు 28 డిగ్రీలుగా నమోదు అవుతున్నాయి. రాత్రి వేళ 18 నుం చి 20 డిగ్రీల వరకు నమోదు అవుతోంది. **సత్తెనపల్లి రూరల్:** సత్తెన పల్లి పట్టణాన్ని మంచు దుప్పటి కమ్మేసింది వాతా వరణం పరి స్థితుల నేపథ్యంలో తెల్లవారుజామున మంచు విప రీతంగా కురిసింది.పొగమంచు కారణంగా ప్రజలు వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రహదారులను పొగ మంచు కమ్మేయ డంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదు రయ్యాయి. పొగమంచు కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక పోవడంతో లైట్లు వేసుకుని ప్రయాణించారు.



కరాటే పోటీల్లో 'శ్రీరామకృష్ణా' విద్యార్థుల విజయం

ప్రజాశక్తి - అమరావతి

చరితారెడ్డి డిఫెన్స్ అండ్ స్పోర్ట్స్ అకాడమి ధరణికోట కర్నూలు జిల్లా నందికొట్కూరులో నాలుగో తేదీన సెకండ్ సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్- 2022 నిర్వ హించారు. ఈ పోటీల్లో గుంటూరు జిల్లాకు చెందిన చరితా రెడ్డి డిఫెన్స్ అండ్ స్పోర్ట్స్ అకాడమి నుండి శ్రీ రామకృష్ణా హిందూ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఓవరాల్ గా 3 బహు మతులు సాధించారు. రెండు బంగారుపతకాలు, ఒక వెండి పతకం సాధించారు. గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ఇన్ ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు ఎం. విజయ, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు సి.అనూరాధ అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు,ఉపాధ్యాయ, ఉపా ధ్యాయురాలు విద్యార్థుల్ని అభినందించారు.

ఫ్లెక్సీల తొలగింపు

ప్రజాశక్తి - అమరావతి



చారిత్రక ప్రాంతమైన అమరావతికి యాత్రికులు, బుద్ధిస్ట్ ప్రముఖులు, ప్రముఖ రాజకీ యవేత్తలు, ఉన్నత ప్రభుత్వాధికారులు నిత్యం వస్తూ ఉంటారు. పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ, ఎవరైనా చనిపోయినప్పుడు సంతాపం తెలుపుతూ, వివిధ రాజకీయ పార్టీల వేడుకల సమయాల్లో అభి నందనలు తెలుపుతూ అమరావతిలోని ప్రధాన రోడ్డులో నెలల తరబడిగా ఉన్న కటౌట్లను, విద్యుత్ స్తంభాలకు ఉన్న ఫ్లెక్సీలను పంచాయతి అధికారులు తొలగించారు. కటౌట్లు విరిగిపడిన ఘటనల్లో వాహన షేక్ గౌసియాదారులు, ప్రజలు ప్రమాదాలు బారినపడుతుండటం, ఇక్కడికి వచ్చే యాత్రికులకూ ఇబ్బందికరంగా ఉంటోంది. గ్రామస్తులు, యాత్రికులు అసహనం వ్యక్తం చేస్తూ ఆయా ఫ్లెక్సీలను తొలగించాలని కోరుతూ ఈ విషయాన్ని సిపిఎం నాయకుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ నేపథ్యంలో సిపిఎం మండల కార్యదర్శి బి.సూరిబాబు, పంచా యతి ఈవో నాగరాజుకు గత నెల 22వ తేదీన ఈ విషయమై అర్జీ సమర్పించారు. గత నెల 28న స్పం దన కార్యక్రమంలో కూడా ఈమేరకు ఎమ్మార్వోకు, ఎండిఒకు ఫిర్యాదు చేశారు. అధి కారులు ఆదేశాల ప్రకారం సోమవారం అమ రావతిలో ఫ్లెక్సీలను పంచాయతి వారు తొల గించారు. ఈ సందర్భంగా సూరిబాబును పలక ్రించిన ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు. ప్రజల అసహనాన్ని, ఇబ్బందులను అధికారులు దష్టికి తీసుకెళ్లడం వల్లే అధికారులు స్పందించి వెంటే ఈ సమస్యను పరిష్కరించారని చెప్పారు. ఫ్లెక్సీలు కట్టే వ్యక్తులు, సంస్థలు, రాజకీయ పార్టీల వారు పంచాయతి నుండి అనుమతి తీసుకోవాలని, నిర్ణీత కాలపరిమితి వరకే ఆ ఫ్లెక్సీలు ఉండేలా చూడాలని పంచాయతి అధికారులను సంబంధిత అధికారులను సూరిబాబు కోరారు.



ధాన్యాన్ని మద్దతు ధరకు అమ్ముకోండి

ప్రజాశక్తి-ముప్పాళ్ల : రైతులు పండించిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా అమ్ముకొని ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలనీ జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి అన్నారు. మండలంలోని మాదలలో పర్యటించిన ఆయన మాదల రైతు భరోసా కేంద్రంలో రైతులతో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యానికి కనీస మద్దతు ధర 'ఎ' రకం ధాన్యాన్ని క్వింటా రూ.2060, 75 కేజీలు రూ.1545,సాధారణ రకం ధాన్యం క్వింటా రూ.2040, 75 కేజీలు రూ.1530 మద్దతు ధరకు కొనుగోలు చేస్తుం దన్నారు. రైతులు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ- క్రాప్ చేయించుకొని ఈ -కెవైసి పూర్తి చేసుకున్న రైతులు రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందవచ్చని తెలిపారు. అదేవిధంగా రైతులు ధాన్యాన్నికి గోనె సంచులు గానీ హమాలీలను సొంతంగా పెట్టు కుంటే ప్రభుత్వ లెక్కల ప్రకారం ఆ పైకాన్ని 21 రోజులలో చెల్లించడం జరుగుతుందన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా మద్దతు ధర పొం దాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఎమ్.అరుణ, వ్యవసాయ సిబ్బంది నరేష్ కుమార్,సతీష్ , రైతులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ పి. మధు










జొన్నల కోటిరెడ్డి సంస్మరణ సభలో మాట్లాడుతున్న ఎన్.వెంకటేశ్వర్లు, పాశం రామారావు, వై.నేతాజి, పుతుంభాక భారతి, జోజయ్య, జెవి రాఘవులు తదితరులు..

నమ్మిన సిద్ధాంతాల కోసం చివరి వరకూ పోరాడిన కోటిరెడ్డి

సంస్మరణ సభలో మాజీ ఎంపి పి. మధు - పలువురు ఘన నివాళి

ప్రజాశక్తి - మంగళగిరి

సమాజంలో దోపిడీ ఉన్నంతవరకు కమ్యూనిస్టు సిద్ధాంతం ఉంటుందని దానికి తిరుగు లేదని సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.మధు అన్నారు. పెదకాకాని మండలం నంబూరు గ్రామంలో సోమవారం సీనియర్ సిపిఎం నాయకులు, ఉపాధ్యాయ ఉద్యమ నేత అమరజీవి జొన్నల కోటిరెడ్డి సంస్మరణ సభ గ్రామంలోని నన్నపనేని ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సభకు పెదకాకాని మండల సిపిఎం కార్యదర్శి నన్నపనేని శివాజీ అధ్యక్ష వహించారు. మధు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కోటిరెడ్డి తాను నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని చివరి వరకూ ఆచరించి పేద ప్రజల అభ్యున్నతి కొరకు పాటుపడ్డారని అన్నారు. ఉపాధ్యాయ వత్తిలో ఉంటూ విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అన్నారు. కోటిరెడ్డి గ్రామంలో ఉంటూ గ్రామ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కల్వకుర్తిలో ఆయన ఉపాధ్యాయుడిగా పని చేసినప్పుడు అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎదుర్కొని నిలబడి పని చేశారని అన్నారు. గతంలో భూమి దానిపై వచ్చిన ఆదాయంతో ఉండేవారని, నేడు డబ్బును సంపాదించే దానిలో తేడా వచ్చిందని అన్నారు. రియల్ ఎస్టేట్ దందా, ఇసుక దందా, భూములు రీ సర్వే పేరుతో అధికార పార్టీ భూములను కొట్టేయడానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు. డబ్బును డబ్బే సంపాదించే రోజుల్లో ఉన్నామని అన్నారు. కానీ ఎల్లప్పుడూ అది పనిచేయదని ఆయన అన్నారు. కమ్యూనిస్టు పార్టీగా ఉన్న చైనా దేశం ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉందని అన్నారు. అక్కడ ఉన్న జనాభా అందరికీ అన్ని వస్తువులు కల్పిస్తుందని తెలిపారు. అంతేగాక ప్రపంచ వ్యాప్తంగా రోడ్లు వేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతుందని విమర్శించారు. ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతం, కులాలు వారిగా ప్రజలను విడగొట్టి తన రాజకీయంగా ఎదగడానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిం చడమే కోటిరెడ్డికి నిజమైన నివాళి అని తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ నంబూరు గ్రామం ప్రజా ఉద్యమాలకు నిలయమని అన్నారు. గ్రామంలో కోటిరెడ్డి పుట్టి పెరిగి అతి చిన్న వయసులోనే కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితులై అనేక ఉద్యమాలు చేశారని తెలిపారు. ఉపాధ్యాయుడిగా ఉంటూనే అనేక ప్రజా సమస్యలను పరిష్కారం కొరకు ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ప్రజా ప్రతినిధులను డబ్బులతో కొనుగోలు చేసి ప్రభుత్వాలు మారుస్తున్న ఇలాంటి పరిస్థితుల్లో కమ్యూనిస్టు పార్టీ వాటికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గ్రామంలో అనేక పేదల కాలనీలు ఏర్పాటుకు కృషి చేశారని అన్నారు. ఆయన మృతి సిపిఎంకు, ఉపాధ్యాయ ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కోటిరెడ్డి ఉపాధ్యాయుడిగా పని చేసిన రోజుల్లో నిర్బంధకాండ ఉందని అన్నారు. ఆనాడు ఆ నిర్బంధ కణానికి వ్యతిరేకంగా పనిచేసి అనేక ప్రజా సమస్యలను, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కారం కొరకు ఎనలేని కృషి చేశారని తెలిపారు. నేడు రాష్ట్రంలో ఉపాధ్యాయులపై ఎన్నడూ లేని విధంగా నిర్బంధకాండ ప్రభుత్వం విధిస్తుందని వాటికి వ్యతిరేకంగా కోటిరెడ్డి స్ఫూర్తితో ఉపాధ్యాయులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై నేతాజీ మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కొరకు చివరికంటా పనిచేసిన ధన్యజీవి కోటిరెడ్డి అని అన్నారు. సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే పుతుంబాక భారతి మాట్లాడుతూ నంబూరు గ్రామం ఉద్యమాల గడ్డ అని అన్నారు. కోటిరెడ్డి చివరి వరకూ కమ్యూనిస్టు గానే బతుకుతూ కుటుంబం మొత్తాన్ని అదే పద్ధతిలో ఉండేటట్లు చూడటం చాలా మంచి పరిణామం అని అన్నారు. సుశీల, అంజమ్మ, నాగరత్నం, మంగమ్మ వంటి వారితో సన్నిహితంగా ఉండేదాన్ని అన్నారు. కాజా, నంబూరు గ్రామాలు ఎర్రగడ్డలని అన్నారు. రక్తసంబంధం కన్నా ఉద్యమ సంబంధమే మెరుగైనదని అన్నారు. నేటి పాలకులు నిరంకుశంగా పరిపాలన చేస్తున్నారని వాటికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గుంటూరు మాజీ సిపిఎం జిల్లా కార్యదర్శి ఈద మాధవరెడ్డి మాట్లాడుతూ జొన్నల కోటిరెడ్డి అతి సామాన్య కుటుంబంలో జన్మించి ఉపాధ్యాయుడిగా, కమ్యూనిస్టుగా పనిచేసి అనేక సమస్యలను పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. ప్రభుతం ఎన్ని నిర్బంధాలు పెట్టిన, జైలుకు వెళ్లారు గాని రాజీ పడలేదని అన్నారు. 78 సంవత్సరాల పాటు ప్రజల కోసం పనిచేసిన మహనీయుడు కోటిరెడ్డి అని అన్నారు. సీనియర్ కమ్యూనిస్టు టి అంజిరెడ్డి మాట్లాడుతూ నంబూరు గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ అబివృద్ధికి కలిసి పనిచేసిన వివరాలను తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కే జోజయ్య మాట్లాడుతూ కోటిరెడ్డి ఉపాధ్యాయ ఉద్యమంలో పనిచేస్తున్న సమయంలో ఆకర్షితులై ఉపాధ్యాయ ఉద్యమంలోకి వచ్చామని తెలిపారు. జిల్లా పెన్షన్ అసోసియేషన్ అధ్యక్షులు శివారెడ్డి మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలపై కోటిరెడ్డి మాస్టర్ చేసిన ఉద్యమాలను వివరించారు. యుటిఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు వి.తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కోటిరెడ్డి ఆదర్శంగా జీవించారని తెలిపారు. సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు మాట్లాడుతూ మంగళగిరి పరిసర ప్రాంతాల్లో ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించడంలో కోటిరెడ్డి చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా మంగళగిరి ప్రాంతంలో 1981 సంవత్సరంలో నిరంకుశ పాలన కొనసాగుతున్నప్పుడు వామపక్షాల అభ్యర్థిగా సమితి అధ్యక్షులుగా నిమ్మగడ్డ రామ్మోహన్ రావు విజయం సాధించే దానిలో నంబూరు గ్రామంలో కోటిరెడ్డి, అంజిరెడ్డి, సామి రెడ్డి చేసిన కృషిని మరువలేనిది అని అన్నారు. ఈ సభలో సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు, సిపిఎం రాజధాని కమిటీ కార్యదర్శి ఎం రవి, నంబూరు గ్రామ సిపిఎం శాఖ కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, కోటిరెడ్డి మాస్టర్ కుటుంబ సభ్యులు జె సుశీల, బి విజయ లక్ష్మి, వి శారద, స్థానిక నాయకులు జే అప్పిరెడ్డి, డి వేణు, ఎన్జీవో సంఘం రాష్ట్ర నాయకులు సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. తొలుత కోటిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.

రైతులకు రుణాలు వెంటనే అందించాలి

ప్రజాశక్తి - పెదనందిపాడు

కాకుమాను, పెదనందిపాడు సొసైటీలకు సంబంధించి రైతులకు రుణాలను వెంటనే మంజూరు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం కాకుమాను జిడిసిసి బ్యాంకు మేనేజర్ నాగేంద్రబాబును రైతు సంఘం నాయకులు, రైతులతో కలిసి మాట్లాడారు. గతేడాది నవంబర్ నెల నుంచి కాకుమాను, పెదనందిపాడు సొసైటీలకు సంబంధించి రుణాలు మంజూరు పూర్తిగా ఆపివేశారని మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లారు, సొసైటీలలో అక్రమాలు జరిగితే రైతులను ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు, గత నాలుగేళ్లుగా రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని, పెట్టుబడులకు ప్రైవేటు రుణాలు ఐదు రూపాయల వడ్డీలకు తీసుకువచ్చి, తిరిగి కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు, రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సొసైటీలు నేడు, రైతుల ప్రయోజనాలను పట్టించుకోకపోవడం సమంజసం కాదన్నారు, వెంటనే అర్హులైన రైతులందరికీ రుణాలు మంజూరు చేయాలని మేనేజర్‌ను కోరారు. మేనేజర్ నాగేంద్రబాబు స్పందిస్తూ సొసైటీలలో జరిగిన అక్రమాలపై విచారణ జరుగుతున్నదని, వాటి వల్ల రుణాల మంజూరు కొంత ఆలస్యం అవ్వడం నిజమేనని పేర్కొన్నారు,



బ్యాంక్ మేనేజర్‌తో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

గతంలో బాండ్లు పూర్తయిన రైతులకు వారంలోపు రుణాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ విధంగా రైతులను సంప్రదించి పేపర్ వర్క్ పూర్తి చేయాలని కాకుమాను,పెదనందిపాడు సొసైటీల సెక్రటరీలకు సూచించారు, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొత్త శివ నాగేశ్వరరావు, కాకుమాను, పెదనందిపాడు సిఐటియు కార్యదర్శులు కందుల శ్రీనివాసరావు, దొప్పలపూడి రమేష్ బాబు, చుక్కా యానాదులు, కొత్త వెంకటశివరావు, రైతు నాయకులు జి.వెంకటేశ్వరరావు, పి. వేణు, కె.వెంకన్న, కాకుమాను చెన్నయ్యలు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశకి - ఫిరంగిపురం

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 29వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు షేక్ మస్తాన్‌వలి అన్నారు. సోమవారం మండలంలోని పొనుగుపాడు గ్రామంలో గ్రామ ఉపసర్పంచ్ కట్టా శ్రీదేవి వ్యవసాయ కార్మికులు జెండా ఆవిష్కరించారు. షేక్ మస్తాన్వలి మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల సమస్యలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పని కల్పించాలని, పెట్రోలు గ్యాస్ ధరలు తగ్గించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం గతం అనేక పోరాటాలు నిర్వహించిందని అన్నారు. జంగారెడ్డిగూడెంలో జరుగుతున్న వ్యవసాయ కార్మిక సంఘం 29వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఆయన కోరారు.



కప్‌ను చూపుతున్న విజేత మోహన్‌సాయి

సిఎం కప్ విజేతగా మోహన్ సాయి

ప్రజాశక్తి - మంగళగిరి

గుంటూరు ఎన్‌టిఆర్ స్టేడియంలో ఆదివారం అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీఎం కప్ ఒపెన్ కరాటే పోటీలలో అండర్ 18 విభాగంలో మంగళగిరికి చెందిన జొన్నాదుల మోహన్ సాయి ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించినట్లుగా కోచ్ ప్రభాకర్ సోమవారం తెలిపారు. అలాగే అంతర్జాతీయ స్థాయిలో ఆదివారం రాత్రి జరిగిన సీఎం కప్ గ్రాండ్ స్లమ్ కరాటే పోటీలలో కూడా పేరొందిన డాన్లను ఎదుర్కొని ఓవరాల్ ఛాంపియనిషిప్ కప్పును సాధించినట్లుగా తెలిపారు. జొన్నాదుల మోహన సాయి 3 నెలల వ్యవధిలో జాతీయ స్థాయిలో 3 గోల్డ్ మెడల్స్, అంతర్జాతీయ స్థాయిలో 1 గోల్డ్ మెడల్ సాధించడం జరిగిందని తెలిపారు. విజయవాడ శారద కాలేజిలో ఎంపిసి మొదటి సంవత్సరం చదువుతున్న జొన్నాదుల మోహన సాయి కరాటేతో పాటు స్కేటింగ్, స్విమ్మింగ్, సైక్లింగ్ మొదలగు క్రీడలలో కూడా తన ప్రతిభ కనపరుస్తున్నట్లుగా తెలిపారు.



మాట్లాడుతున్న జెసి జి. రాజకుమారి

ట్రాన్స్‌జెండర్స్ సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-గుంటూరు

ట్రాన్స్ జెండర్స్ సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. సోమవారం గుంటూరు రూరల్ మండలం నాయుడుపేటలో ట్రాన్స్ జెండర్స్ నివసిస్తున్న అంబేద్కర్ కాలనీని జెసి రాజకుమారి సందర్శించారు. జేసీ మాట్లాడుతూ అంబేద్కర్ కాలనీలో మంచినీరు, ఇళ్ళు, ఆధార్ కార్డు, ఓటరు కార్డులలో కొన్ని సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, వీటిని పరిష్కరించడానికి జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ట్రాన్స్ జెండర్స్‌కు ఐడి కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. ట్రాన్స్ జెండర్ నీరజ మాట్లాడుతూ కాలనీలో 450 కుటుంబాలు నివసిస్తున్నాయని, అందరు పేద వారేనని, రేషన్ కార్డులు లేక ప్రభుత్వ పథకాలు అందట్లేదని, రేషన్ కార్డ్స్ ఇప్పించాలని కోరారు. ఇంటి పన్ను వేయాలని, వితంతు పెన్షన్లు అందించాలని, ఓటు హక్కు లేని వారికి ఓటు హక్కు కల్పించాలని, అలాగే ట్రాన్స్ జెండర్స్ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, డాక్టర్లకు అవగాహన కల్పించాలని కోరారు. బి ఫారం వున్నవారికే కరెంట్ మీటర్లు ఇస్తున్నారని, లేని వారికి బి ఫారం లేని వారికి పంచాయితీ వారి నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ అడుగుతున్నారని, కాని పంచాయితీ వారు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇవ్వట్లేదని జెసి దృష్టికి తీసుకొచ్చారు. తమ కుటుంబ సభ్యుల కార్డులలో తమ పేరును తొలగించి తమకు ప్రత్యేకంగా కార్డు ఇప్పించాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, వీధి లైట్స్ నిర్వహణను పంచాయితీ వారే చూసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ట్రాన్స్ జెండర్స్‌లో చదువుకున్న వారు వున్నారని, అర్హతను బట్టి వారికి మున్సిపాలిటీ, పంచాయితీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్స్ శాఖ ఏ.డి సువార్త మాట్లాడుతూ 146 మంది ట్రాన్స్ జెండర్స్‌కు పెన్షన్లు, 96 మందికి గుర్తింపు కార్డులు, పది మందికి జీజీహెచ్ ద్వారా డాక్టర్ సర్టిఫికెట్స్ అందించడం జరిగిందన్నారు. ఎస్సీ వెల్ఫేర్ డిడి మధుసూదనరావు, తహశీల్దార్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదాలు నివారణకు బారికేడ్లు

ప్రజాశక్తి-నాదెండ్ల

నాదెండ్ల మండలం పరిధిలోని గణపవరం జాతీయ రహదారిపై ప్రమాదాలను నివారించేందుకు చర్యలు గణపవరం జాతీయ రహదారిపై ప్రమాదాలు నివారించేందుకు పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేర బారికేడ్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని నాదెండ్ల ఎస్ఐ ఆవులు భాస్కర్ రావు తెలిపారు గతంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని కారణం చేత ఏర్పాటు చేయటం వలన ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయని ఆయన తెలిపారు ఈ భారీ కేట్లను చిలకలూరిపేట రూరల్ సీఐ అచ్చయ్య సోమవారం పరిశీలించారు సీఐ అచ్చయ్య మాట్లాడుతూ వీలైనంతవరకు ప్రమాదాలను పూర్తిగా అరికట్టేందుకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో కళాశాల అధ్యాపకులు, కంపెనీ ప్రతినిధులు

ప్రాంగణ ఎంపికల్లో 'ఎఎంరెడ్డి' విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-నరసరావుపేట

మండలంలోని పెట్లూరువారిపాలెం పరిధిలోని ఎఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం బహుళ జాతి జెన్ టెక్ ఆగ్రో క్రోప్ సైన్సెస్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో వ్యవసాయ విద్య చివరి సంవత్సరం చదువుతున్న (అగ్రికల్చరల్ ఫైనల్ ఇయర్) విద్యార్థులు 45 మంది పాల్గొనగా, అందులో 16 మంది ఉద్యోగాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు నియామక పత్రాలు, జెన్ టెక్ క్రాప్ సైన్సెస్ హెచ్ ఆర్ కిషోర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కుమార్ మాట్లా డుతూ ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు శిక్షణా కాలంలో వార్షిక వేతనం రూ 2.24 లక్షలు అందుకోనున్నట్లు తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు రేపటి నుండి చేర నున్నట్లు ఈ మేరకు నియామక పత్రాలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ఎ.ఏం.రెడ్డి కళాశాలల సెక్రటరీ, కరస్పాండెంట్ అట్లూరి శాంతి, కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

'పల్లె వెలుగు' పొడిగింపుపై హర్షం

ప్రజాశక్తి-విజయపురిసౌత్



మాచర్ల నుంచి విజయపురి సౌత్‌కు వచ్చే పల్లె వెలుగు బస్సు సర్వీసులను స్థానిక డౌన్ మార్కెట్ వరకు పొడిగిం చడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు ఆర్టీసీ బస్సు లు అంబేద్కర్ సెంటర్ వరకు వచ్చి మరలా మాచర్ల చేరుకునేవి.ఈ నేపథ్యంలో విజయపురిసౌత్ ఎమ్మా ర్పీఎస్ నాయకుడు ఊరే మార్క్ ఆధ్వర్యంలో మాచర్ల ఆర్టీసీ డిఎం కు ఆర్టీసీ బస్ సర్వీసులను డౌన్ మార్కెట్ వరకు పొడి గించాలని పలు సార్లు విన్నవించారు.దీనితో సమస్యను తెలు సుకున్న డిఎం పిచ్చయ్య బస్సు సర్వీసులను డౌన్ మార్కెట్ వరకు పొడిగించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తెగుళ్ల నివారణకు పంట మార్పిడి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

పంట మార్పిడి విధానం వల్ల మిర్చి పంటలకు ఆశించే తెగుళ్ళు నివారించవచ్చని పల్నాడు జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బి జె .బెన్ని రైతులకు వివరించారు.పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం అబ్బూరు గ్రామంలో మిర్చి పంటలను జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బెన్ని సోమవారం పరిశీలించారు. నల్ల తామర పురుగు నివారణకు వేసవిలో లోతుగా దుక్కులు దున్నుకోవాలని రైతులకు సూచించారు వైయస్సార్ తోటబడి కార్యక్రమం లో బెన్ని పాల్గొన్నారు. పంటల యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు తెగుళ్ళు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు వివరించారు. ఈ



రైతులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బెన్ని

సందర్భంగా జిల్లాఉద్యానవన శాఖ అధికారి బెన్ని తెగుళ్ళు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో సత్తెనపల్లి ఉద్యానవన శాఖ అధికారిణి సి హెచ్ జననీ ఉద్యానవన సహాయకులు పవన్ కుమార్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించిన జడ్జి

ప్రజాశక్తి - వినుకొండ



మండల లీగల్ సర్వీస్ అథా రిటీ చైర్మన్, వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి ఏ.తౌషిద్ హుస్సేన్ న్యాయ వాదులతో కలసి సోమ వారం గవర్నమెంట్ హాస్పిటల్ ను సందర్శించారు. వివిధ విభాగాలను పరిశీలించారు. అనంతరం గైనిక్ వార్డును, జనరల్ వార్డును, హాస్పటల్లోనే వివిధ విభాగాలను పరిశీలించారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. హాస్పటల్లో అందిస్తున్న వివిధ రకాల చికిత్సల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్‌ను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్న వైద్యు లను అభినందించారు. సందర్శించిన వారిలోబార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అరే సామ్రాజ్యం,కె.చెన్నకేశవరెడ్డి,పి. గౌస్‌మొహిద్దీన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

చదువుకుంటే ఏ రంగంలోనైనా రాణించొచ్చు

ప్రజాశక్తి-యడ్లపాడు

కష్టపడి చదువుకున్న వారు ఏ రంగములోనైనా రాణిస్తారని జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా అన్నారు. యడ్లపాడు మండలం సొలసలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు, వికలాంగులకు, విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లా డారు. జాన్ సైదా జ్ఞానేశ్వర ఫౌండేషన్ స్థాపించి పేదవారికి సహాయము చేస్తూ ప్రతి ఒక్కరికి మార్గ దర్శకముగా ఉన్నారని నాదెండ్ల మండల మాజీ ఎంపిపి, వైసిపి నాయకులు కంజుల వీరారెడ్డి అన్నారు. అనంతరం 32 మంది వృద్ధులకు ఒక్కొక్కరికి రూ.2,000, నలుగురు వికలాం



గులకు రూ. 5,000, 10వ తరగతిలో 500 మార్కులు పైన వచ్చిన నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, సంకురాత్రిపాడు మాజీ సర్పంచ్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల కలలను నిజం చేయండి

ప్రజాశక్తి-నరసరావుపేట



తల్లిదండ్రుల కలలను విద్యార్థులు నిజం చేయాలని జీవితంలో ఉన్నత స్థితికి చేరి తల్లిదండ్రులకు కళాశాలకు పుట్టి పెరిగిన ప్రాంతానికి విద్యార్థులకు తీసుకువచ్చేలా విద్యార్థులు నడుచుకోవాలని నరస రావుపేట ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు అన్నారు. స్థానిక కోటప్పకొండ రోడ్డులో నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ప్రథమ సంవత్సర విద్యార్థుల ప్రవేశం సంద ర్భంగా నిర్వహించిన ఓరియెంటేషన్ - 2022 వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పల్నాడు జిల్లా ఎస్పీ వై. రవి శంకర్ రెడ్డి, ఏపీ స్టేట్ కౌన్సిల్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ డాక్టర్ కె.రామ్మోహన్ రావు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎస్పీ మాట్లాడుతూ లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదవాలని విజయ సాధనకు మార్గం కష్టపడడమేనన్నారు. కళాశాల వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి మాట్లాడుతూ తమ కళాశాలకు రాష్ట్రంలో 4వ ఉత్తమ ఇంజనీరింగ్ కళాశాల గా టైమ్స్ ఆఫ్ ఇండియా సర్వే గుర్తించిందన్నారు. ఈ ఏడాది కార్పొరేట్ స్థాయి టెక్నా లజీ ట్రైనింగ్ ద్వారా ఎంపిక చేసిన విద్యార్థులకు రూ 20 నుండి 30 లక్షల వరకు వార్షిక వేతనం లభించే విధంగా శిక్షణ ఇవ్వబోతున్నామని పేర్కొన్నారు. గత ఏడాది ప్రముఖ బహుళ జాతి కంపెనీలు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో తమ కళాశాలకు చెందిన 850 మందికి పైగా విద్యార్థులు కొలువులు సాధించారని తెలిపారు. కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేష్ బాబు మాట్లాడుతూ త్వరలో సిల్వర్ జూబ్లీ వేడుకలను కళాశాలలో భారీ స్థాయిలో నిర్వహించబోతున్నామని తెలిపారు. అనంతరం ఏపీ స్టేట్ కౌన్సిల్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ డాక్టర్ కె. రామ్మోహన్‌రావు, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాస్‌కుమార్, ఎన్ఐటి కళాశాల ప్రిన్సిపాల్ టి హరికృష్ణ ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులను ఘనంగా సన్మానించారు.

సత్తెనపల్లి కళాకారులకు 'తెలుగువెలుగు' పురస్కారాలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పట్టణానికి చెందిన కళాకారులకు తెలుగు వెలుగు సాహితి పురస్కారాలు,తెలుగు వెలుగు జాతీయ విశిష్ట గ్రామీణ కళాజ్యోతి పురస్కారాలను అందుకున్నారు. ఈ పురస్కారాలను తెలంగాణలోని వరం గల్లులో ఆదివారం వారికి ప్రదానం చేశారు. వరంగల్లులోని ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ తెలుగు సాహితి వేదిక 10వ వార్షికోత్సవమును పురస్కరించుకొని రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ రంగాలలో ప్రావీణ్యం పొందిన 150 మంది కళాకారులను జాతీయ పురస్కారాలతో గౌరవించింది.

సత్తెనపల్లికి చెందిన కళాకారులు, కళా సంస్థల అధినేతలు, విశ్రాంతి ఉపాధ్యాయులకు ఈ పురస్కారాలు ప్రదానం చేశారు. ప్రధానం



చేశారు. పౌరాణిక రంగం బెజగం రవి కుమార్, కళా సేవారంగం తెలగతోటి కోటేశ్వరరావు (టీచర్), డాక్టర్ సరికొండ రమాదేవి (రచయిత), అంజినాయక్ కళారంగం, బుడగాల సుబ్బారావు (కళా సేవ రంగం) వీరికి 'తెలుగు వెలుగు జాతీయ గ్రామీణ కళాజ్యోతి పురస్కారాలతో సత్కరిం చారు. ఈ కళాకారులను శాలువా జ్ఞాపిక ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు.

పరస, అబ్బరాజుపాలెంలలో'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి- పెదకూరపాడు

మండలంలోని పరస, అబ్బరాజుపాలెం గ్రామాలలో సోమవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి ఈ ప్రభుత్వం వల్ల ధరలు పెరిగాయా తగ్గాయా పథకాల అందుతున్నాయా, రాజధాని తదితర అంశాలపై ప్రజలు అడిగి తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రమేషు గోపాలరావు అప్పారావు అజ్మల్లా ప్రసాదు భాస్కరరావు కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

జయహో బిసి మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -నరసరావుపేట

అట్టడుగువర్గాల ప్రజల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సామాజిక తత్వవేత్త ఉద్యమకారుడు, సంఘ సేవకుడు జ్యోతిరావు పూలే ఆశయాల కనుగుణంగా పనిచేస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిపి అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. రేపు విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో జరగనున్న జయహో బిసి మహాసభ విజయవంతం చేయాలని, బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని బీసీల ఐక్యత చాటాలని కోరారు. స్థానిక ప్రకాష్ నగర్ లోని వైసిపి కార్యాలయంలో సోమవారం మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడున్నరేళ్లుగా అట్టడుగు వర్గాల వారికి మేలు చేస్తూ వైసిపి సామాజిక విప్లవ తీసుకువచ్చిం దన్నారు. బీసీ లు అంటే సమాజానికి వెన్నెముక వర్గాలని నమ్మి బిసిలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో మరింత బలోపేతం చేసే దిశగా ముఖ్యమంత్రి జగన్ కృషి చేశారన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో 15 సెంట్ల స్థలంలో బీసీ భవన్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రొంపిచర్ల వ్యవసాయ



మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ పదవి కాలం ముగుస్తున్న నేపథ్యంలో ఈసారి ఆ పదవి బీసీలకు కేటాయిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఈ ఎం స్వామి, షేక్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ ఆశా బేగం ఖాజావలి మాష్టర్, ఎంపీపీ మూరబోయిన శ్రీనివాసరావు, వైసీపీ మండల నాయకులు షేక్ పొదిలి కాజా,బీసీ సెల్ అధ్యక్షులు అచ్చి శివకోటి, మాజీ కౌన్సిలర్ మాడిశెట్టి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి-రెంటచింతల

ఇటీవల గుండెపోటుతో మరణించిన మండలంలోని మెట్టుగుడిపాడుకు చెందిన వైసిపి దళిత నాయకుడు మాచవరపు దాసు కుటుంబాన్ని మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోమవారం పరామర్శించారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు రెండు లక్షల రూపాయలను కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం దాసు ఎనలేని కృషి చేశారని, అలాంటి నాయకుడిని కోల్పోవడం పార్టీకి తీరని లోటుగా అభివర్ణించారు. పార్టీ కోసం పని చేసిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. జడ్పిటిసి ఎస్.నర్సిరెడ్డి,ఎంపిపి దాసరి చౌడేశ్వరి, వైసిపి నాయకులు ఉమామహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
మంగళవారం 6 డిసెంబర్ 2022

ప్రజాస్వామ్యంలో ఓటు కీలకం

జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమని, ఇందులో యువత భాగస్వాములు కావాలంటే ప్రాథమికంగా ఓటరుగా నమోదు కావాలని, అర్హత ఉన్న వారు వెంటనే ఓటరు కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్శిటీలో ఓటరు నమోదు క్యాంపెయిన్‌లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మతో కలసి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్హత ఉన్నా ఓటరుగా నమోదు చేసుకోవటంలో యువత కొంత నిర్లక్ష్యం వహిస్తున్నారని, విద్యావంతులైన యువత ఓటరుగా నమోదుకు దరఖాస్తు చేసుకోవాలంటే ఓటరు నమోదు యాప్ ద్వారా ఐదు నిమిషాల సమయం పడుతుందన్నారు. యువత ఓటు హక్కు పొందటంతోపాటు ఎన్నికల సమయంలో ఖచ్చితంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటరుగా నమోదుకు అవగాహన కల్పించిన వెంటనే వర్సిటీలో 2,900 మంది దరఖాస్తు చేసుకున్నందుకు, సహకరించిన యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. 8వ తేదీ వరకూ అవకాశం ఉన్నందున 18ఏళ్లు నిండిన వారందరూ నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు మోవిడి వాణి, సాయిశ్రీ మాట్లాడారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ రఘునాథ్, పొన్నూరు నియోజకవర్గం ఈఆర్వో డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, చేబ్రోలు తహశీల్దారు సుజాత, పొన్నూరు తహశీల్దారు శ్రీకాంత్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆధార్ నవీకరణపై విస్తృత అవగాహన

ఆధార్ కార్డు అప్డేట్‌పై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ యం. వేణుగోపాల్ రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ శాఖ, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పోస్టల్ విభాగము, బ్యాంక్‌లలో ఆధార్ కేంద్రాలలో ఆధార్ కార్డు వివరములు నవీకరించుకోవాలని ప్రజలకు సూచించారు. 5-7 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వారు, 15-17 ఏళ్ల వయస్సు గల పిల్లల వివరాలు ఉచితంగా నమోదు చేసుకోవచ్చన్నారు. ఆధార్ కేంద్రాల వద్ద అధిక రుసుము వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆధార్ కార్డు నమోదు నవీకరణ సమాచారం కోసం 1947 టోల్ ఫ్రీ నెంబరు ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు.అనంతరం, ఆధార్ నమోదు వాల్ పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమములో డిస్ట్రిక్ట్ లెవెల్ ఆదార్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు, ఎస్‌పి కె. ఆరిఫ్ హఫీజ్, డిఎల్‌డిఒ జె.మోహనరావు



అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విసి రాజశేఖర్;తదితరలు

అంటరానితనం పై అంబేద్కర్‌ది అలుపెరగని పోరాటం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

అంటరానితనంపై అంబేద్కర్ అలుపెరగని సమరం సాగించారని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పట్టేటి రాజశేఖర్ అన్నారు. సోమవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో భారతదేశ రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేడ్కర్ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ జీవిత త్యాగ ఫలమే నేటి భారతీయుల జీవన వికాసం అని కొనియాడారు. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయ, సామాజిక సంస్కర్తగా భారతీయులకు పరిచయం చేయక్కర్లేని పేరు అనీ, కుల, మత రహిత ఆధునిక భారత దేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారనీ అన్నారు. అంబేద్కర్ పై ప్రతీ ఒక్కరూ స్వీయ అవగాహన కలిగి ఉండాలని ప్రతీ విద్యార్థి అంబెడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ఉన్నత వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. రెక్టార్ ఆచార్య వరప్రసాద మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బీ కరుణ, అంబేడ్కర్ చైర్ విభాగ సమన్వయ కర్త ఆచార్య వై. అషోక్ కుమార్,వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ , సమన్వయ కర్తలు,విద్యార్థులు పాల్గొన్నారు.



నరశింహాచారిన సత్కరిస్తున్న ఉత్సవ కమిటీ

రంగస్థల కళాకారుడు నరశింహాచారికి సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రముఖ రంగస్థల కళాకారుడు మానేపల్లి నరశింహాచారిని ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవ కమిటీ సోమవారం సత్కరించింది. స్థానిక బోస్‌రోడ్డులోని పెమ్మసాని థియేటర్‌లో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారథ్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా విశేష ప్రజాదరణ పొందిన కర్ణ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. కళాకారుల సత్కారాల పండుగలో భాగంగా పట్టణానికి చెందిన సీనియర్ రగస్థల కళాకారుడు నరశింహాచారిని సత్కరించారు. కార్యక్రమంలో జి. సురేష్, పి.యేసుకుమార్, షేక్ రసూల్, కె.ఆశీర్వాదం, కె.మనోజ్, తరుణి హేమంత్, ఎం.రాఘవరావు, పి.పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలకు రోశయ్య పేరు పెట్టండి

వర్ధంతి సభలో పలువురు వక్తల విజ్ఞప్తి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో నూతనంగా నిర్మిస్తున్న 17 ప్రభుత్వ వైద్య కళాశాలలో ఒకదానికి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య పేరు పెట్టాలని జన చైతన్య వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ప్రథమ వర్ధంతి సభలో వక్తలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రోశయ్య ప్రథమ వర్ధంతి సభకు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ కొణిజేటి రోశయ్య తన రాజకీయ అనుభవాలతో కఠినమైన సమస్యలను సహితం సమయస్ఫూర్తితో సులభంగా పరిష్కరించేవారన్నారు. 16 సార్లు ఆంధ్ర ప్రదేశ్ లో రాష్ట్ర బడ్జెట్లను ప్రవేశపెట్టిన ఘనత రోశయ్యకే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే మద్దాల గిరి ప్రసంగిస్తూ ఆర్యవైశ్యులను ఐక్యపరిచి సామాజిక సేవా సంస్థగా ఆర్యవైశ్య సంఘానికి ప్రపంచ గుర్తింపు అందించిన రాజనీతిజ్ఞులు రోశయ్య అని కొనియాడారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రసంగిస్తూ జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ రోశయ్య హిందూ కళాశాల విద్యార్థిగా, విద్యార్థి నాయకుడిగా రాజకీయ రంగ ప్రవేశం చేశారని వారికి కాంస్య విగ్రహాన్ని గుంటూరులోని హిందూ కళాశాల కూడలిలో ప్రతిష్టించాలని విజ్ఞప్తి చేశారు. ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డి.ఏ.ఆర్ సుబ్రహ్మణ్యం, సిపిఎం నేత భావన్నారాయణ, బిజెపి నేత వనమా నరేంద్ర, కాంగ్రెస్ పార్టీ నేత కొరివి వినయ్ కుమార్, జనసేన పార్టీ నేతలు బి శ్రీనివాస్ యాదవ్, గాదె వెంకటేశ్వరరావు, కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు దేవరశెట్టి చిన్ని, ఆర్యవైశ్య సంఘం మాజీ కార్యదర్శి కోటా నరేంద్ర, తెలుగు భాషా ఉద్యమ సంస్థ కన్వీనర్ డాక్టర్ వి సింగారావు, చరిత్ర అధ్యాపకులు పాలేరుపోతురాజు, పాత్రికేయులు నిమ్మరాజు చలపతి రావు ,మానవతా కో కన్వీనర్ సలీం మాలిక్, తుళ్లూరు సూరిబాబు, యడ్లపల్లి కష్ణ ప్రసంగించారు.



రోశ య్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డొక్కా మాణిక్య వరప్రసాద్

తాగునీటి సరఫరాకు రేపు అంతరాయం

ప్రజాశక్తి-గుంటూరు

సంగం జాగర్లమూడి నుండి గుంటూరు నగరానికి నీటిని సరఫరా చేయు ప్రధాన పైప్ లైన్ల లీకుల మరమత్తుల నిర్వహణ వల్ల డిసెంబర్ 7వ తేదీన నగరంలో కొన్ని ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని కమిషనర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో పలు ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాపై ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని, రిజర్వాయర్ పరిధిలో, ప్రధాన పైప్ లైన్ల మీద లీకులు సరి చేస్తే ప్రజలకు సరిపడా తాగునీరు సరఫరా చేయవచ్చన్నారు. ముఖ్యంగా సంగం జాగర్లమూడి హెడ్ వాటర్ వర్క్స్ నుండి నగరానికి తాగునీరు సరఫరా చేసే ప్రధాన పైప్ లైన్‌పై అధికంగా లీకులు ఏర్పడ్డాయని, వాటి మరమ్మతులు బుధవారం చేపట్టనున్నామని తెలిపారు. కావున 6, 7, 8, 9, 10, 11, 12 డివిజన్లలోని రైలుపేట, కొత్తపేట, సాంబశివపేట, గుంటూరువారితోట, పొత్తూరువారితోట, రామిరెడ్డితోట, లాలాపేటలోని కొంత ప్రాంతం, పట్నంబజార్‌లోని కొంత ప్రాంతం, బాలజినగర్, ఎల్‌బినగర్ ప్రాంతాల్లో బుధవారం తాగునీటి సరఫరా పూర్తిగా నిలిపివేయ బడుతుందని, గురువారం యధావిధిగా సరఫరా జరుగుతుందన్నారు. కావున నగర ప్రజలు గమనించి, ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.



క్రీడాకారులను అభినందిస్తున్న కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ గోపాల కృష్ణ

చెస్ టోర్నీలో ఆర్‌విఆర్ విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

తమ కళాశాల విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల్లో రాణించడం అభినందనీయమని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇటీవల లాంలోని చలపతి ఫార్మసీ కళాశాలలో జరిగిన ఏఎన్‌యు అంతర కళాశాలల ఉమెన్స్ చెస్ టోర్నమెంట్‌లో ఆర్‌విఆర్ కళాశాల జట్టు ప్రథమ స్థానంలో నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుందన్నారు. సోమవారం బహుమతి సాదించిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు మేధా శక్తిని పెంపొందించుకోవడానికి దోహదపడతాయని, జాతీయ స్థాయిలో జరిగే క్రీడల్లో పాల్గొనే విధంగా తగిన శిక్షణను అందుకోవాలని, విద్యార్థులు వారి అభీష్టం మేరకు క్రీడల్లో ప్రోత్సహించేందుకు తమ కళాశాలలో అన్ని రకాల సదుపాయాలతో పాటు శిక్షణను అందించడం జరుగుతుందని అన్నారు. కళాశాల ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణ ప్రసాద్, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.గౌరీశంకర్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

స్థలం అన్యాక్రాంతం కాకుండా చూడండి

ప్రజాశక్తి -దుగ్గిరాల: మండలంలోని తుమ్మపూడి గ్రామంలో ఉన్న కార్పెంటర్ బిల్డింగ్ స్థలం అన్యాక్రాంతం అవుతుందని, దాని కొలిపించి ప్రతిష్టంగా హద్దు రాళ్ళ వేయించాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మన్నవ నాగమల్లేశ్వరరావు కోరారు. సోమవారం గ్రామ కార్యదర్శి భవాని సూచన మేరకు సచివాలయ సర్వేలకు అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మన్నవ మాధవరావు, ఎలమంచి వెంకటేశ్వరరావు, మరణం తిరుపతి రామయ్య, సుబ్బులు, నాగార్జున, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



యువత స్వయం ఉపాధిని ఎంచుకోవటం అభినందనీయం

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక చినరావూరుతోటలో యువకుడు ఎన్. కిరన్ నూతనంగా ఏర్పాటు చేసిన కిరణ్ చికెన్స్‌ను దర్శకులు కనపర్తి రత్నాకర్ ముఖ్యఅతిదిగా పాల్గొని ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాదిని ఎంచుకోవటం అభినందనీయమన్నారు. నిరుద్యోగ ముయత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా మెరుగైన ఉపాదిని వెతుక్కోవాలన్నారు. వ్యాపారం లాభసాటి కావాలని, నిర్వాహకుడు కిరణ్‌ను అభినందించారు. కార్యక్రమంలో బిషప్ సువర్ణరాజు, ఎం.పున్నయ్య, కె.బన్ని, జి.సంజీవరావు, ఎన్.రమేష్, బి.అశోక్ పాల్గొన్నారు.



ప్రాతూరులో సంజీవిని ఆరోగ్య సేవలు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని ప్రాతూరు గ్రామంలోని టిడిపి కార్యాలయం వద్ద సోమవారం సంజీవిని ఆరోగ్య సేవలో భాగంగా 90 మందికి వైద్య సేవలు అందించినట్లు టిడిపి ప్రాతూరు గ్రామ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాసరావు తెలిపారు. బిపి, షుగర్, గుండె సంబంధిత వ్యాధులు ఉన్న వారికి, పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేసినట్లు శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చొక్కా ఫ్రాన్సిస్, ప్రాతూరు రాజేష్, సంజీవని రథం వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

ప్రజాశక్తి- పెదనందిపాడు

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అవలంబిస్తున్న నియంతృత్వ, అప్రజాస్వామిక వైఖరిని నిరసిస్తూ 7వ తేదీన గుంటూరు జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎస్టియు ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నా కార్యక్రమంలో జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎస్టియు గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు పిలుపునిచ్చారు.సోమవారం పెదనందిపాడు మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రధాన ప్రాథమిక పాఠశాల ఆవరణ యందు ధర్నా కరపత్రాలను ప్రదర్శించారు. ఎస్టియు నాయకులు ఉదయ్ భాస్కర్,పి. పుల్లయ్య, రహీం పాల్గొన్నారు.

గుంటూరులో స్పందనకు 117 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు : స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, పరిష్కరించిన అర్జీలు రీఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాల్లో నిర్వహించిన స్పందనలో ప్రజల నుండి అర్జీలను కలెక్టర్‌తోపాటు జెసి రాజకుమారి, సహాయ కలెక్టర్ శివనారాయణశర్మ, డిప్యూటీ కలెక్టర్ లలిత, డిఆర్ఒ కె.చంద్రశేఖరరావు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన 117 మంది అర్జీలు అందచేశారు. కలెక్టర్ మాట్లాడుతూ మండల, డివిజన్ స్థాయిలలో నిర్వహించే స్పందన కార్యక్రమానికి అధికారులంతా ఉదయం 9 గంటలకు తప్పని సరిగా హాజరు కావాలన్నారు. ఫొటో అప్లోడ్ చేయకుండా అర్జీ



పరిష్కరించినట్లు నివేదిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శ్రీనివాసరెడ్డి, డిఆర్‌డిఎ పీడీ హరిహరనాథ్, డ్వామా పీడీ యుగంధర్ కుమార్, ఎస్సీ వెల్ఫేర్ డిడి మధుసూదనరావు, డిఎంఅండ్‌హెచ్ డాక్టర్ సుమయాఖాన్ పాల్గొన్నారు.

ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలి

వయోపరిమితి, పరీక్ష కాలవ్యవధి పొడిగించాలని, ఫైర్, జైలువార్డన్ పోస్టులు విడుదల చేసి, పోలీసు ఉద్యోగాల అభ్యర్థుల అభ్యర్థులకు న్యాయం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్ఐ) జిల్లా కన్వీనర్ వై.కృష్ణకాంత్ కోరారు. ఆయా సమస్యలపై డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అభ్యర్థులు స్పందనలో అర్జీ అందచేశారు. ఈ సందర్భంగా కృష్ణకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. ముఖ్యంగా వయోపరిమితిలో ఎలాంటి మార్పులూ చేయలేదని, దీనివల్ల నాలుగేళ్ల నుండి ఎదురు చూస్తున్న అభ్యర్థులు నిరాశ చెందుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో వయోపరిమితిని



కనీసం ఐదేళ్లు పెంచాలని డిమాండ్ చేశారు. పరీక్షకు సిద్ధం కావటానికి 52 రోజులే ఉందని, అధిక సిలబస్ రీత్యా కనీసం 90 రోజుల సమయం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో అభ్యర్థులు గోపి, విజయ్‌కాంత్, రవి, మస్తాన్, ప్రకాష్, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

ఇసుక అక్రమ తవ్వకాలు అరికట్టాలి

కొల్లిపర మండలం బొమ్మువారిపాలెం రీచ్‌లో జెసిబిలు ఉపయోగించి నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వుతున్నారని, ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా అరికట్టాలని జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు కోరారు. ఈ మేరకు ఆ పార్టీ నాయకులు స్పందనలో అర్జీ అందచేశారు. ఇటీవల తాము రీచ్‌ను సందర్శించగా అక్రమ తవ్వకాలు వెలుగు చూశాయన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక, మట్టి తవ్వకాల వల్ల ఆప్రాంతంలో రైతులకు నష్టం జరుగుతోందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రేటు కంటే అధికంగా వసూలు చేస్తున్నారని, లారీ సామర్థ్యానికి మించి 35 టన్నుల వరకూ ఇసుక రవాణా చేయటం వల్ల రహదారులు పూర్తిగా దెబ్బతింటున్నాయని తెలిపారు. కరకట్ట కూడా పూర్తిగా దెబ్బతిని గ్రామాలు వరదలకు గురవుతున్నాయన్నారు. కొన్ని లారీలకు వైటేజీ కూడా లేదన్నారు. జాయింట్ కలెక్టర్ ఆప్రాంతాన్ని పరిశీలించి ఇసుక క్వారీని ఆపేయాలని చెప్పినా కొనసాగిస్తున్నారని, రెండ్రోజుల్లో అక్రమ ఇసుక రవాణాను అరికట్టకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఆస్తి లాక్కున్న కొడుకు పట్టించుకోవట్లేదు

తమ కుమారుడు జెట్టి దుర్గారావు తమ కొద్దిపాటి పొలం, ఇళ్లు రాయించుకొని తల్లిదండ్రుల గురించి పట్టించుకోవట్లేదని తండ్రి సుబ్బారావు తన కుమార్తె వెంకట పద్మావతితో కలిసి స్పందనలో అర్జీ అందచేశాడు. కండ్రికలో 48 సెంట్లు భూమిని లాక్కున్నాడని, గుంటూరులో 48 గజాలలో ఉన్న ఇంటిని కూడా తీసుకున్నాడన్నారు. పొలానికి ఎనిమిదేళ్ల నుండి కౌలు కూడా ఇవ్వట్లేదని, తమ యోగక్షేమాలు పట్టించుకోవట్లేదని వాపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని, కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలని కోరారు.



ఫిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం

ప్రజాశక్తి-గుంటూరు

ఫిర్యాదుల పరిష్కారానికి సచివాలయ కార్యదర్శులు ప్రాధాన్యం ఇవ్వాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. సోమవారం కమిషనర్ చాంబర్‌లో స్పందన, సచివాలయ కార్యదర్శులతో జూమ్ ద్వారా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సచివాలయాల్లో కరెంట్ బిల్లులు, ఈ.సి. దరఖాస్తులు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఇతర ప్రభుత్వ సేవలపై వాలంటీర్లు ప్రతి ఇంటిలో తెలియ చేయాలన్నారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు స్పందన నిర్వహించాలని, అర్జీలపై విచారణ రిపోర్ట్ అప్‌లోడ్ చేసిన తర్వాతనే క్లోజ్ చేయాలని చెప్పారు. లేకుంటే తగు చర్యలు తీసుకోవాలని అదనపు కమిషనర్‌ని ఆదేశించారు. అనంతరం ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించగా పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్యం తదితర



అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్

విభాగాలకు 47 ఫిర్యాదులు అందాయి. అదనపు కమిషనర్ పి.రోజా, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్ఈ భాస్కర్, సిటీప్లానర్ మూర్తి, సిఎంఒహెచ్ డాక్టర్ విజయలక్ష్మి, మేనేజర్ శివన్నారాయణ పాల్గొన్నారు.

ఎస్టీలకు సాగు పట్టాలివ్వండి

బెల్లంకొండ మండలంలోని చంద్రాజుపాలెం, కందిపాడు గ్రామాలకు చెందిన చెంచు, ఎరుకల, యానాది పేదలు 30 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న కోనంకి బీటు ఫారెస్ట్ భూమికి పట్టాలు మంజూరు చేయాలని పిడిఎం ఆధ్వర్యంలో విన్నవించారు. తొలుత కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టగా పిడిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ, నాయకులు మస్తాన్‌వలి మాట్లాడారు.

నరసరావుపేట పట్టణ శివారు ప్రాంతాలైన కేశానుపల్లి, ఎల్‌టి నగర్, విస్సప్పాలెం తదితర ప్రాంతాల్లో రియల్టర్లు అనధికారిక వెంచర్లు వేయడంతోపాటు ప్రభుత్వ భూములు, కాల్వలను ఆక్రమిస్తున్నారని పిడిఎం నాయకులు ఫిర్యాదు చేశారు. ఆక్రమణలను విడిపించడంతోపాటు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

సంచార జాతులను ఆదుకోండి

సంచార జాతులకు కుల ధ్రువపత్రంతోపాటు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని పిరమల్రి కల్లర్ తేవల్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విన్నవించారు. తొలుత కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేయగా నాయకులు మాట్లాడుతూ



సంచార జాతులను విస్మరించిందని విమర్శించారు.

సత్తెనపల్లిలో ప్రత్యేక స్పందనకు 92 ఫిర్యాదులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : స్పందనకు వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక స్పందనకు కలెక్టర్ హాజరవగా వివిధ సమస్యలపై 92 ఫిర్యాదులను ప్రజలు అందించారు.



సచివాలయాన్ని ప్రజలకు దగ్గరగా పెట్టండి



సత్తెనపల్లి పట్టణంలో 21, 22 వార్డుల సచివాలయాన్ని వార్డులకు దూరంగా ఉన్న 23 వార్డు వెంకటపతి కాలనీలో ఏర్పాటు చేశారని, వివిధ పనుల మీద సచివాలయానికి వెళ్లేందుకు వృద్ధులు మహిళలు ఇబ్బందులు పడుతున్నారని 21 వార్డుకు చెందిన అవ్వారు ప్రసాదరావు అర్జీనిచ్చారు. వార్డు సచివాలయాన్ని 21 వార్డు కబేళాల స్థలంలో ఏర్పాటు చేస్తే ప్రజలకు సౌలభ్యంగా వుంటుందన్నారు.

బతికే ఉన్నాం.. రేషన్ కార్డు ఇవ్వండి



తాము బతికుండగానే చనిపోయారంటూ రేషన్ కార్డు తొలగించారని సత్తెనపల్లి మండలం కట్టమూరుకు చెందిన మాగంటి వెంకటేశ్వర్లు, నరసమ్మ దంపతులు ఫిర్యాదు చేశారు. రేషన్ కార్డు రద్దవడంతో సంక్షేమ పథకాలు సైతం అందడం లేదని, తమ కార్డును పునరుద్ధరించాలని కోరారు.

పట్టాలిచ్చి ఏడాదైనా స్థలం చూపలేదు



పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా ఇంటి పట్టాలిచ్చి ఏడాదైనా ఇప్పటికీ స్థలం చూపలేదని ముప్పాళ్ల మండలం ఇరుకుపాలేనికి చెందిన మేడా రాములమ్మ, మేడా రామతులసమ్మ అర్జీనిచ్చారు. మొదటి విడతలో నలుగురికి పట్టాలిచ్చినా స్థలం చూపలేదని కలెక్టర్‌కు విన్నవించకున్నారు.

ఆపరేషన్ చేయకుండానే రూ.51 వేల బిల్లు



కిడ్నీలో రాళ్లున్నాయని పిడుగురాళ్ల అంజిరెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు వెళితే ఆరోగ్యశ్రీ కింద ఆపరేషన్ చేస్తామని చెప్పి థియేటర్లలోకి తీసుకెళ్లారని, అయితే ఆపరేషన్ చేయకుండా బయటకు తీసుకొచ్చారని, మళ్లీ కబురు చేస్తామని చెప్పినా చేయలేదని బెల్లంకొండ మండలం నందిరాజుపాలేనికి చెందిన మురికిపూడి పరిశుద్ధం అనే మహిళ ఫిర్యాదు చేశారు. పైగా ఆపరేషన్ చేసినట్లు మాత్రం ఆరోగ్యశ్రీ కింద రూ.51 వేలు పొందారని, తాను మరో ఆస్పత్రికి వెళ్లగా అపరేషన్ అవసరం లేదని చెప్పారని వివరించారు. దీనిపై అంజిరెడ్డి ఆస్పత్రి యాజమాన్యాన్ని సంప్రదించగా చైతనైంది చేసుకో అంటూ దురుసుగా మాట్లాడారని తెలిపారు.

పల్నాడు స్పందనకు 90 ఫిర్యాదులు



ప్రజాశక్తి - పల్నాడు జిల్లా : ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని పల్నాడు జిల్లా జెసి ఎ.శ్యామ్‌ప్రసాద్ చెప్పారు. కలెక్టరేట్‌లోని స్పందన హ్యాలులో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో డిఆర్ఒ వినాయకంతో కలిసి ప్రజల నుండి 90కు పైగా అర్జీలు స్వీకరించారు. వీటి పరిష్కారంలో జాప్యం చేయొద్దని అధికారులను జెసి ఆదేశించారు. ఇదిలా ఉండగా స్పందనలో దరఖాస్తు చేసుకున్న వికలాంగునికి ట్రై సైకిల్‌ను అందించారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చంద్ర షాపింగ్ మాల్ 12వ వార్షికోత్సవం సందర్భంగా మేనేజింగ్ పార్టనర్ సహకారంతో అర్జిదార్లకు భోజనం ఏర్పాటు చేశారు.

ఐదెకరాలను ఆక్రమించారు..

పిడుగురాళ్ల పట్టణంలో తమ ఐదెకరాల భూమిని ఎం.దుర్గారావు, వెంకటేశ్వర్లు, రామకోటయ్య, ఎర్రం నాగరాజు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పిడుగురాళ్లకు చెందిన కొడుకుపల్లి ఆనందకుమార్, ప్రకాష్, కృష్ణవేణి, భారతి ఫిర్యాదు చేశారు. దీనిపై విఆర్ఒను సంప్రదించినా పట్టించుకోవడం లేదని, పైగా అక్రమార్కులకే అధికారులు వత్తాసు పలుకుతూ తమను బెదిరిస్తున్నారని చెప్పారు. తమకు రక్షణ కల్పించడంతోపాటు భూమిని



ఇప్పించాలని కోరారు. ఫిర్యాదును పోలీసులకు జెసి సిఫార్సు చేశారు.

తాగునీటి చెరువులోకి మురుగు నీరు

వినుకొండ పట్టణానికి తాగునీరు సరఫరా చేసే సింగర చెరువులో మురుగునీరు కలుస్తోందని పలువురు ఫిర్యాదు చేశారు. టీచర్స్ కాలనీ, మిద్దె బావి, సుందరయ్య కాలనీ మీదగా మురుగునీరు సింగర చెరువులో చేరుతోందని, కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని చెప్పారు. కొద్ది నెలలుగా కందిపప్పు ఇవ్వడం లేదని ఫిర్యాదు చేయగా తక్షణమే డీడీలు కట్టించు అందించాలని అధికారులను జెసి ఆదేశించారు. కార్యక్రమంలో ఆలిండియా కిసాన్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు టి.ఆంజనేయులు, కార్యదర్శి సీతయ్య, రఫీ, భాస్కరరావు, సురేష్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

హాస్టళ్ల పర్యవేక్షణ

సాంఘిక సంక్షేమ సహాయ సంక్షేమ అధికారి కార్యాలయం దూరంగా ఉండటం వలన విద్యార్థులు తమ సమస్యలను విన్నవించేందుకు ఇబ్బంది పడుతున్నారని ఎఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు మహంకాళి సుబ్బారావు ఫిర్యాదు చేశారు. వినుకొండ పట్టణంలో 3, ఈపూరు మండలంలో 1 హాస్టల్స్ ఉండగా పర్యవేక్షణ అధికారి కార్యాలయం 70 కిలోమీటర్ల దూరంలో గల గురజాలలో ఉందని చెప్పారు. నరసరావుపేట సాంఘిక సంక్షేమ సహాయ అధికారికి ఈ రెండు ప్రాంతాల్లోని హాస్టళ్ల పర్యవేక్షణను అప్పగించాలని, పిడుగురాళ్లలోని హాస్టళ్లను గురజాల అధికారి పరిధిలోకి తేవాలని కోరారు. హాస్టల్స్ మ్యాపింగ్‌లో నియోజకవర్గాలకు ప్రామాణికంగా తీసుకోవాలన్నారు.

